http://www.agnidharanews.com

# అగ్నిధార

సోమవారం 16 సెప్టెంబర్ 2024

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## పదుల సంఖ్యలో

# ఆశావహులు

- పీసీసీ పీఠముడి వీడిపోవడంతో ప్రభుత్వానికి సవాల్‌గా మారిన మంత్రి వర్గ కూర్పు
- ఇక సాధ్యమైనంత తొందరగా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం డిసైడ్ అయినట్లు సమాచారం
- ఇంకా ఆరు ఖాళీలు ఉండగా, ఆశావహులు భారీ క్యూలో ఉన్నారు
- ఎలాగైనా మంత్రి పదవి కైవసం చేసుకుని బుగ్గ కారులో తిరిగేయాలని తహతహలాడుతున్నారు.



హైదరాబాద్

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి.. 9 నెలలు గడిచిపోవడంతో మలి దశ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని అంటున్నారు. వరద నష్టంపై కేంద్ర సాయం కోరుతూ ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి పనిలో పనిగా?. మంత్రివర్గ కూర్పుపై అధిష్టానం అనుమతి తీసుకుంకున్నారని చెబుతున్నారు. మొన్నటిదాకా సీఎం రేవంత్ రెడ్డి జోడు పదవులలో కొనసాగారు. పీసీసీ చీఫ్‌గా మహేష్ కుమార్ గౌడ్‌ను నియమించడంతో సీఎం రేవంత్ రెడ్డి పార్టీ బాధ్యతల నుంచి ఫ్రీ అయ్యారు. ఇక సాధ్యమైనంత తొందరగా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేయాలని సీఎం డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. ఇన్నాళ్లు క్యాబినెట్ విస్తరణకు పీసీసీ చీఫ్ నియామకమే అడ్డుగా ఉండేది. సామాజిక సమీకరణల దృష్ట్యా ఎవరికి ఏ పదవి ఇవ్వాలనే తర్జనభర్జన కొనసాగింది. ఇప్పుడు పీసీసీ పీఠముడి వీడిపోవడంతో మంత్రి వర్గ కూర్పు ప్రభుత్వానికి సవాల్‌గా మారిందంటున్నారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలుపుకుని 11 మంది - మిగతా3లో



తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా

## మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నూతన పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు**

హైదరాబాద్

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నూతన పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. దీంతో గత కొంతకాలంగా టీపీసీసీ అధ్యక్షుడు ఎవరంటూ సాగిన ఉత్కంఠకు తెరపడినట్లు అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, - మిగతా3లో



## పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు

- కేటీఆర్ పై పొన్నం ప్రభాకర్ విమర్శలు
- మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం
- శాంతిభద్రతలు ఉండరాదని కేటీఆర్ కోరుకుంటున్నారా అంటూ ఫైర్
- గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా అంటూ వ్యాఖ్యలు

హైదరాబాద్

బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ శాంతిభద్రతల పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో శాంతిభద్రతలు - మిగతా3లో

## రైతు భరోసా కోసం

# ఎదురు చూపులు

- ఈ సారి రుతు పవనాలు సరైన కాలంలోరాలేదు
- రాష్ట్రంలో వర్షాలు ఒకింత ఆలస్యం అయినా.. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి.
- నీరు ఉండటంతో రైతులంతా వ్యవసాయ పనుల్లోకి దిగినా వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన సాగు పెట్టుబడుల్లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వ్యవసాయ పెట్టుబడుల సాయం ' రైతు భరోసా ' ఇంకా అందలేదు.
- ఇంకా వేలాది మంది రైతులు అర్హులు అయినా పంట రుణాలు మాఫీ కాలేదు.




హైదరాబాద్

తెలంగాణలో రైతాంగానికి సాగు కష్టాలు తప్పడం లేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల గత రెండు వ్యవసాయ సీజన్లను రైతులు నష్టపోయారు. ఈ సారి రుతు పవనాలు సరైన కాలంలోరాలేదు. రాష్ట్రంలో వర్షాలు ఒకింత ఆలస్యం అయినా.. ఆగస్టులో కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ల వల్ల ప్రాజెక్టులు అన్నీ నిండిపోయాయి. కాల్వల్లో నీరు పారుతోంది. చెరువులు కుంటలు పూర్తిగా జల కళతో ఉట్టిపడుతున్నాయి. నీరు ఉండటంతో రైతులంతా వ్యవసాయ పనుల్లోకి దిగినా వ్యవసాయం చేసుకోవడానికి అవసరమైన సాగు పెట్టుబడుల్లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారులను - మిగతా3లో




## రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

- అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన
- ప్రజలు తీర్పు చెప్పే వరకు ఆ కుర్చీలో కూర్చోను
- ఢిల్లీలో ఎన్నికలకు నెలరోజుల సమయం ఉంది
- న్యాయస్థానం నుంచి నాకు న్యాయం జరిగింది.
- పార్టీ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించిన కేజ్రీవాల్
- పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు
- హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ప్రచారంపై పార్టీ నేతలతో చర్చ
- ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతానని, తాను నిజాయతీపరుడినైతే ఓట్లు వేస్తారన్న కేజ్రీవాల్

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో..

## అన్ని అడ్డగోలు హామీలు, కల్లబొల్లి మాటలు!



- కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలో మూడు సార్లు పాల ధర పెంచింది
- ఇక హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏకంగా గంజాయి అమ్మడానికి పర్మిషన్ కావాలని అర్జీ పెట్టుకుంది
- తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు, ఆరు గ్యారెంటీలు అనే డ్రామాలతో రోజులు గడుపుతున్నారు
- తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతుంటే కళ్లు మూసుకున్నారు
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. లీటర్ పాలపై రూ. 5 పెంచేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలో మూడు సార్లు పాల ధర పెంచిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఇక హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏకంగా గంజాయి అమ్మడానికి పర్మిషన్ కావాలని అర్జీ పెట్టుకుందని తెలిపారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజులు, ఆరు గ్యారెంటీలు అనే డ్రామాలతో రోజులు గడుపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అన్ని అడ్డగోలు హామీలు, - మిగతా3లో



## ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయి

- తూర్పు భారతదేశం కోసం రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయి
- ఇది ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తుంది
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రజలు సాధికారత సాధిస్తారు
- 6 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ
- మరో 20 వేల మందికి గుడ్ న్యూస్
- టాటానగర్-పాట్నా వందేభారత్ రైలుకు టాటా నగర్ లో ప్రారంభోత్సవం
- అదే సమయంలో మిగతా ఐదు రైళ్లకు వర్చువల్‌గా ప్రారంభోత్సవం

# రెండ్రోజుల్లో ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

**న్యూఢిల్లీ :** లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో అరెస్టై జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్.. తాజాగా సంచలన ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఆరు నెలల తర్వాత జైలు నుంచి బయటుకు వచ్చిన కేజ్రీవాల్.. ఇవాళ పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన కీలక ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. 'రెండు రోజుల తర్వాత నేను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తాను. ప్రజలు తీర్పు చెప్పే వరకు ఆ కుర్చీలో కూర్చోను. ఢిల్లీలో ఎన్నికలకు నెలరోజుల సమయం ఉంది. న్యాయస్థానం నుంచి నాకు న్యాయం జరిగింది. ఇప్పుడు ప్రజాకోర్టు నుంచి న్యాయం కావాలి. ప్రజల ఆజ్ఞ మేరకే నేను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటాను' అని కేజ్రీవాల్ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలనే ఇన్నాళ్లూ రాజీనామా చేయలేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మహారాష్ట్రతో పాటు ఢిల్లీకి కూడా ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయి దాదాపు ఆరు నెలల పాటు జైలులో ఉన్న ఆయన తాజాగా బెయిలుపై బయటకు వచ్చారు. ఈ ఉదయం ఆయన తొలిసారి పార్టీ




కొత్త హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

అయితే, ఈ వ్యాఖ్యల పట్ల పార్టీలో అంతర్గతంగా చర్చ బయలుదేరడంతో ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా కేజ్రీవాలే ఉండాలని పార్టీలో ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. అయితే, కేజ్రీవాల్ వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటంటే... నవంబరులో ఎన్నికలకు వెళ్లి సత్తా నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారని భరద్వాజ్ వివరించారు. ప్రజలు కేజ్రీవాల్ నిజాయతీపరుడు అని గుర్తిస్తే ఆప్ ఎన్నికల్లో గెలుస్తుందని, కేజ్రీవాల్ మరోసారి సీఎం అవుతారని స్పష్టం చేశారు.

అంతకుముందు కేజ్రీవాల్ కార్యకర్తల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ప్రజల్లోకి వెళ్లి ఓటు వేయమని అడుగుతాను. నేను నిజాయతీపరుడిని అనుకుంటే ప్రజల నాకు ఓటేస్తారు. అప్పుడు నేను సీఎం సీటులో కూర్చుంటా. లేదంటే లేదు" అని కార్యకర్తలతో జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మరో రెండ్రోజుల్లో సీఎం పదవికి తాను రాజీనామా చేస్తానని, తర్వాత పార్టీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తుందని, ఆ తర్వాత సీఎం పేరును నిర్ణయిస్తుందని కేజ్రీవాల్ వివరించారు.

### నెక్స్ట్ సీఎం ఎవరు?

తన ప్రకటన మేరకు అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేస్తే.. తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. తన తరువాత పార్టీలో ముఖ్యనాయకుడు సభ్యుడు ముఖ్యమంత్రి అవుతారని కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రజల మధ్యకు వెళ్లి సపోర్ట్ కోరతానని కేజ్రీవాల్ చెప్పారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉంటుంది. అయితే, నవంబర్‌లో జరగనున్న మహారాష్ట్ర ఎన్నికలతో పాటే ఢిల్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

## మేం అధికారంలోకి రాగానే మద్య నిషేధాన్ని ఎత్తేస్తాం : ప్రశాంత్ కిషోర్



బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి రాగానే మద్య నిషేధాన్ని రద్దు చేస్తామని జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను వివరిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. పీకే మీడియాతో మాట్లాడుతూ.. జన్ సురాజ్ ప్రభుత్వం ఏర్పడితే అధికారంలోకి వచ్చిన గంటలోపే బీహార్‌లో ఉన్న మద్యపాన నిషేధాన్ని ఎత్తేస్తామని వ్యాఖ్యానించారు. అందుకోసం తాము రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని చెప్పారు. రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టిన యాత్రపై పీకే మాట్లాడుతూ.. ఆయన కనీసం ఇప్పటికైనా ఇంటి నుంచి బయటకువచ్చి ప్రజల మధ్యకు వెళ్లడం మంచి పరిణామమే అన్నారు. తేజస్వి యాదవ్, సీఎం నితీశ్ కుమార్ వల్ల రాష్ట్రానికి నష్టం తప్ప ప్రయోజనం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. బీహార్ ప్రజలు 30 ఏళ్లుగా వారిని భరిస్తున్నారని అన్నారు. ఇకనైనా వారు బీహార్‌ను విడిచిపెట్టాలని సూచించారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. బీహార్‌లో 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వం ఉన్నప్పటికీ అభివృద్ధి సూచీల్లో వెనుకబడి ఉందని తేజస్వీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఆయన రాజకీయ నాయకుడు కావడానికి ఏకైక కారణం మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు కావడమే అని ఎద్దేవా చేశారు. కాగా బీహార్‌లో 2016 ఏప్రిల్ నుంచి మద్య నిషేధం అమల్లో ఉన్నది.

# ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ ఒకేసారి 6 వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. మోదీ నేడు ఝూర?ండ్ లోని టాటా నగర్ జంక్షన్ రైల్వే స్టేషన్ టాటానగర్-పాట్నా వందేభారత్ రైలును ప్రారంభించారు. అదే సమయంలో మరో ఐదు రైళ్లను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మిగతా ఐదు రైళ్లు... భాగల్ పూర్-దుమ్కా-హౌరా... బ్రహ్మపూర్-టాటానగర్... గయ-హౌరా... దేవగఢ్-వారణాసి... రూర్కేలా-హౌరా మార్గాల్లో నడుస్తాయి. తన పర్యటన సందర్భంగా మోదీ టాటా నగర్ రైల్వే స్టేషన్ వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. మోదీ టాటా నగర్ లో భారీ రోడ్ షోలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, భారీ వర్షం కారణంగా ఆ రోడ్ షో రద్దయింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జార్ఖండ్ లో 6 కొత్త వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ప్రధాని మోదీ జంషెడ్‌పూర్ పర్యటన రద్దు చేయబడింది. దీని తరువాత ప్రధాని రాంచీ విమానాశ్రయం నుంచి ఆన్‌లైన్‌లో వివిధ పథకాలను ప్రారంభించారు. భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కారణంగా రోడ్ షో కూడా రద్దయింది. జార?ండ్‌ను వేగంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ఈ క్రమంలో కొత్త వందేభారత్ రైళ్ల సంఖ్య 54 నుంచి 60కి పెరుగుతుందని రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

### 21,000 కోట్లతో

దీంతోపాటు మోదీ రూ.21 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. జార్ఖండ్ లో ప్రధాని పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ దాదాపు ఆరు గంటల పాటు జార?ండ్‌లో ఉంటారు. ప్రధాని మోదీ భద్రత కోసం 3,000 మందికి పైగా పోలీసులు, సైనికులను మోహరించారు. ప్రధాని మోదీ ఫ్లాగ్ ఆఫ్ చేసిన వందే భారత్





రైళ్లు బెర్హంపూర్-టాటా, రూర్కెలా-హౌరా, డియోఘర్-బనారస్, హౌరా-గయా, హౌరా-భాగల్పూర్ మధ్య నడుస్తాయి. ఈ కొత్త వందే భారత్ రైళ్లు యాత్రికులు దేవఘర్‌లోని బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కాళీఘాట్, కోల్‌కతాలోని బేలూర్ మఠం వంటి మతపరమైన ప్రదేశాలకు త్వరగా చేరుకోవడానికి సహాయపడతాయి.

### టూరిజం

ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. తూర్పు భారతదేశం కోసం రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయి. ఇది ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రజలు సాధికారత సాధిస్తారని పేర్కొన్నారు. వందేభారత్ వంటి ఆధునిక రైళ్లను నడపడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మోదీ వెల్లడించారు. వారణాసి, డియోఘర్‌లను వందే భారత్ రైలు ద్వారా అనుసంధానించిన తర్వాత, బాబా బైద్యనాథ్‌ను చూడటానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇది జార?ండ్‌లో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందన్నారు. జంషెడ్‌పూర్ ఇప్పటికే పారిశ్రామిక నగరం. ఇక్కడ అనేక పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

### మరోవైపు

జార?ండ్‌కు వెళ్లే ముందు ప్రధాని మోదీ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. జార?ండ్ వేగవంతమైన అభివృద్ధి కోసం తాము కృతనిశ్చయంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నేడు ఉదయం 10 గంటలకు టాటానగర్‌లో ఆరు 'వందే భారత్'లకు జెండా ఊపి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టాటానగర్‌లో రూ.660 కోట్లకు పైగా విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రధాని జాతికి అంకితం చేశారు. దీంతోపాటు 20,000 మంది ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీన్ లబ్ధిదారులకు మంజూరు లేఖలను పంపిణీ చేశారు.


## అరవింద్ కేజ్రీవాల్ అగ్నిపరీక్ష
## ఢిల్లీ సీఎం రాజీనామాపై రాఘవ్ చద్దా




ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్ట్ అయి బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఆరు నెలల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్ ఆదివారం పార్టీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. తాను నిజాయితీపరుడినని ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చేవరకూ సీఎం పగ్గాలు చేపట్టబోనని చెప్పారు. కాగా కేజ్రీవాల్ సంచలన ప్రకటనపై పార్టీ సీనియర్ నేత రాఘవ్ చద్దా స్పందించారు. కేజ్రీవాల్ తన పదవిని త్యజించి అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు. ఆప్‌నకు ఓటు వేయడం ద్వారా కేజ్రీవాల్ నిజాయితీపరుడని ఢిల్లీ ప్రజలు నిర్ధారించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ దీవార్ మూవీలోని సన్నివేశాన్ని తలపిస్తూ ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ అమాయకుడని తమ చేతిపై రాసుకోవాలని చద్దా కోరారు. ఢిల్లీ ప్రజలు తమ తీర్పును వెలువరించేవరకూ తాను సీఎం స్థానంలో కూర్చోబోనని వెల్లడిస్తూ రెండు రోజుల్లో ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించడం ఆప్ వర్గాల్లో కలకలం రేపింది. ప్రజా తీర్పు అనంతరమే తాను సీఎం పదవి చేపడతానని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. కేజ్రీవాల్ అమాయాకుడా..? దోషా..? అని తాను ఢిల్లీ ప్రజలను అడగదలుచుకున్నానని చెప్పారు. ఢిల్లీ నూతన సీఎంను ఎన్నుకునేందుకు ఆప్ ఎమ్మెల్యేలతో రెండు రోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే ఏడాది ఆరంభంలో జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను మహారాష్ట్రతో పాటు ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు.

# ముస్లింలను విడగొట్టేందుకే ఇంజనీర్ రషీద్ విడుదల

**శ్రీనగర్ :** బారాముల్లా ఎంపీ ఇంజనీర్ రషీద్ జైలు నుంచి విడుదల కావడంతో మోదీ ప్రభుత్వంపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ముస్లింలను విడుగొట్టేందుకే అసెంబ్లీ ఎన్నికల ముందు ఇంజనీర్ రషీద్‌ను జైలు నుంచి విడుదల చేశారని ఆరోపించారు. ఒకప్పుడు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వారే.. ప్రస్తుతం ఆ పార్టీతో జత కట్టారని మండిపడ్డారు. గతంలో అంటే 1987లో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను ఈ సందర్భంగా మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినదించిన వారితోనే నేడు కలిశారంటూ బీజేపీపై ఆయన నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీతో జత కట్టిన నేషనల్ కాన్ఫరెన్స్ రేపు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే.. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం మళ్లీ పేట్రేగిపోతుందంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై సైతం ఆయన స్పందించారు. 2019లో ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఈ అయిదేళ్లలో రాష్ట్రంలో ఉగ్రవాద



కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉగ్రవాదుల చేతికి ఆయుధాలు ఎలా వస్తున్నాయని మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇంజనీర్ రషీద్ జైలు నుంచి విడుదలవుతున్నారంటే.. అతడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు చెందిన వ్యక్తి అని ఆయన స్పష్టం చేశారు. శనివారం జమ్మూ కశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలపై ఆయన విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీల పాలనలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రం తీవ్రంగా నష్టం పోయిందంటూ ప్రధాని మోదీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదులకు నిధులు అందిస్తున్నారనే ఆరోపణలపై ఇంజనీర్ రషీద్‌ను గతంలో ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నాటి నుంచి ఆయన ఢిల్లీలోని తీహాడ్ జైల్లో ఉన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బారాముల్లా లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో దిగారు. ఆయన ప్రత్యర్థి, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లాపై ఇంజనీర్ రషీద్ భారీ అధిక్యంతో గెలుపొందిన విషయం విధితమే. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. తీహాడ్ జైలు నుంచి బెయిల్‌పై ఇంజనీర్ రషీద్ ఇటీవలే విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, పీడీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 5వ తేదీన మూడు దశల్లో జరగనున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడనున్నాయి.

## తేల్చిచెప్పేసిన మంత్రి..
## ఇక ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయను



**బెంగళూరు:** ఇకపై ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేసేది లేదని మధుగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర సహకారశాఖ మంత్రి రాజణ్ణ వెల్లడించారు. తుమకూరులో మీడియాతో మాట్లాడుతూ... ఇకపై ఎటువంటి ఎన్నికల్లోనూ పోటీ చేసే ఆలోచన లేదన్నారు. ఎమ్మెల్యేతోపాటు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నానన్నారు. అయితే క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగుతానని, అవసరమైనవారిని గెలిపిస్తానన్నారు. నచ్చకుంటే ఓడించి తీరుతానన్నారు. మధుగిరిని జిల్లా కేంద్రం చేయాలనే ప్రయత్నం కొనసాగిస్తానన్నారు. తన అధికారం ముగిసేలోగా మధుగిరిని జిల్లాను చేస్తానన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పనులు చేయడం లేదని, నియోజకవర్గ అభివృద్ధి తన ఆశయమన్నారు. మధుగిరి నుంచి 2023 ఎన్నికల్లో 91,166 ఓట్ల మెజారిటీతో జేడీఎస్?కు చెందిన ఎంవీ వీరభద్రయ్యపై గెలుపు సాధించారు. 2018లో వీరభద్రయ్య చేతిలో ఓటమి చెందారు. రాజణ్ణ విలక్షణమైన రాజకీయ నాయకుడు. తప్పు ఎవరు చేసినా, ఎంతటివారైనా సొంత పార్టీలో అగ్రస్థానంలో ఉన్నా విమర్శలు చేస్తారు. ముక్కుసూటిగా మాట్లాడేతత్వం కలిగినవారు.

# కుప్ప కూలిన మూడంతస్తుల భవనం.. 10 మంది సజీవ సమాధి

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మూడంతస్తుల భవనం కుప్పకూలింది. దీంతో 9 మంది సజీవ సమాధి అయ్యారు. మీరట్‌లోని జాకీర్ కాలనీలో భవనం కూలిపోయింది. ఇప్పటివరకు 9 మంది చనిపోగా, మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వర్షం కురుస్తున్నప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు శిథిలాలను తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యాయి. శిథిలాల కింద 14 మంది చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ దీపక్ మీనా వెల్లడించారు. వారిలో ఎనిమిది మందిని రక్షించామన్నారు. మిగిలినవారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ ఘటన శనివారం సాయంత్రం జరిగిందని తెలిపారు. కాగా, ప్రమాద ఘటనపై యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ స్పందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

స్థానిక జకీర్ కాలనీలో ఉన్న ఈ భవనం 50 ఏళ్ల నాటిది. శిథిల పరిస్థితుల్లో ఉన్న భవనం గత సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలింది. భవనం కింద ఓ డైరీ ఫామ్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనలో ఒక కుటుంబం మొత్తం సమాధి అయిపోయింది. కొన్ని పశువులు మృత్యువాత పడ్డాయి.

సమాచారం అందుకున్న వెంటనే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు, స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఒక పక్క వర్షం పడుతుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. స్థానిక వలంటీర్లు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. అర్ధరాత్రి 2 గంటల వరకు శిథిలాలు తొలగించగా, ఈ ఉదయం మళ్లీ ప్రారంభమయ్యాయి. కూలిన భవనం ఇరుకు ప్రదేశంలో ఉండడంతో బుల్డోజర్లు అక్కడి వెళ్లలేకపోతున్నాయని పోలీసులు తెలిపారు.

తీవ్రంగా గాయపడిన ఐదుగురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించామని, వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతులను ఒకే కుటుంబానికి చెందిన నఫీసా



(63), ఫర్హానా (20), అలీసా (18), సాజిద్ (40), సానియా (15), సాఖిబ్ (11), సిమ్రన్ (15 నెలలు), ఆలియా (6), రిజా (7), రిమ్సా (5 నెలలు) గా గుర్తించారు. భవనం కూలిన ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా పెరిగిన మల్లెపూల ధర.. కిలో ఎంతంటే...



**చెన్నై:** ఓనం పండుగ సందర్భంగా పూల ధరలు పెరిగాయి. కిలో మల్లెపూలు రూ.2,000కు విక్రయమవుతున్నాయి. పండుగ సందర్భంగా మలయాళీయులు పువ్వులతో వివిధ రకాల ముగ్గులు వేస్తుంటారు. దీంతో, తిరువనంతపురం చుట్టుపక్కల ప్రాంతాలకు కన్నియాకుమారి జిల్లా దోవాలై నుంచి పూలు ఎగుమతి చేస్తుంటారు. అలాగే, కేరళ వ్యాపారులు ఇక్కడికి నేరుగా వచ్చి కొనుగోలు చేస్తుంటారు. దోవాలై పూల మార్కెట్‌కు ఇతర ప్రాంతాల నుంచి కూడా 150 నుంచి 200 టన్నుల పూలు దిగుమతి అవుతుంటాయి. వినియోగం పెరగడంతో శుక్రవారం 150 టన్నులు పూలు విక్రయమయ్యాయి. గరిష్ఠంగా కిలో మల్లెపూలు రూ.2,000, పిచ్చి పువ్వులు రూ.1,600కు విక్రయమయ్యాయి.

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో.. అన్ని అడ్డగోలు హామీలు, కల్లబొల్లి మాటలు!

-మొదటిపేజీ తరువాయి

కల్లబొల్లి మాటలే అని ఆయన ధ్వజమెత్తారు.

**ప్రజాస్వామ్యం జవాబుదారీతనంతోనే వర్ధిల్లుతుంది.. దౌర్జన్యంతో కాదు: కేటీఆర్**

ప్రజాస్వామ్యం జవాబుదారీతనంతోనే వర్ధిల్లుతుందని, దౌర్జన్యంతో కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజల హక్కుల గురించి రాహుల్ గాంధీ ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతుంటే కళ్లు మూసుకున్నారని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడమేనా మీ ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. ప్రజల గొంతుకే అసలైన ప్రజాస్వామ్యమని ఎక్స్ వేదికగా చెప్పారు. 'జవాబుదారీతనంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. దౌర్జన్యం కాదు. ప్రజల హక్కుల గురించి రాహుల్ గాంధీ ఎన్నో ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతుంటే రాహుల్ కళ్లు మూసుకున్నారు. రాహుల్ జీ.. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా గుర్తుచేస్తున్నా.. ప్రజల గొంతుకే



అసలైన ప్రజాస్వామ్యం. అణచివేత కాదు. బుల్డోజర్లతో ఇండ్లు కూల్చడం, అసమ్మతిని అణచివేయడం, జర్నలిస్టులపై దాడి చేయడమేనా ప్రజాస్వామ్యం?. ప్రశ్నించే గొంతులను అణచివేయడం, ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడమేనా మీ ప్రజాస్వామ్యం?. ఇది ప్రజాస్వామ్యం కాదు.. నిరంకుశత్వం, అరాచకం.' అంటూ ట్వీట్ చేశారు.

**10 వేల కోట్ల అప్పు కోసం.. ఐటీ పరిశ్రమకు కేటాయించిన 400 ఎకరాలు తాకట్టుకు!: కేటీఆర్**

హైదరాబాద్‌లో భూములను తాకట్టు పెట్టాలని రేవంత్ రెడ్డి సర్కారు చూస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఐటీ పరిశ్రమకు కేటాయించిన సుమారు 400 ఎకరాల భూమిని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల రుణాన్ని తీసుకోవడానికి యత్నిస్తున్నదని ఆరోపించారు. భూములను తాకట్టు పెడితే కొత్త పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 'హైదరాబాద్‌లో ఐటీ, అనుబంధ పరిశ్రమలకు కేటాయించడానికి ఉద్దేశించిన సుమారు 400 ఎకరాల విలువైన భూమిని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు తాకట్టు పెట్టి రూ. 10 వేల కోట్ల రుణాన్ని తీసుకోవడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తున్నది అనే వార్త ఆందోళన కలిగిస్తున్నది. నగరం చుట్టుపక్కల ఐటీ, అనుబంధ రంగాల పరిశ్రమలు వచ్చి, తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన జరగాలె. కానీ ఈ భూములు తాకట్టు పెడితే కొత్త పరిశ్రమలు ఎలా వస్తాయి?. ఈ ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.' అంటూ ట్వీట్ చేశారు.

# రైతు భరోసా కోసం ఎదురు చూపులు

-మొదటిపేజీ తరువాయి

ఆశ్రయిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి రైతుల ఖాతాల్లో జమ కావాల్సిన వ్యవసాయ పెట్టుబడుల సాయం ' రైతు భరోసా ' ఇంకా అందలేదు. 2018 డిసెంబరు నుంచి 2023 డిసెంబరు దాకా రైతుల పేరున ఉన్న రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే మూడు విడతల్లో రుణాలు మాఫీ చేశామని ప్రకటించింది. అయినా, ఇంకా వేలాది మంది రైతులు అర్హులు అయినా పంట రుణాలు మాఫీ కాలేదు. ఆ వ్యవహారాన్ని చక్కదిద్దే పనిలో ఉన్న ప్రభుత్వం రైతు భరోసాను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ' రైతు బంధు ' పేర పెట్టుబడుల కోసం ఒక ఎకరాకు, రూ.5వేల చొప్పున ఏటా రూ.10వేలు సాయం చేసేది. కాంగ్రెస్ తమ ఎన్నికల హామీల్లో బాగంగా ప్రధాన హామీగా ఇచ్చిన రైతు భరోసాలో ప్రతీ ఎకరాకు రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు పంట పెట్టుబడి సాయంగా అందిస్తామని పేర్కొంది.రైతు బంధు పేరును అయితే మార్చి రైతుభరోసాగా పేర్కొన్నది కానీ, ఇంకా సరైన విధివిధానాలు రూపొందించలేదు. ఎన్ని ఎకరాల వరకు సాయం అందించాలి..? ఎందరికి అందించాలి..? వంటి వివరాలు సేకరిస్తోంది. గతంలో రైతు బంధు కింద సాగుయోగ్యం కానీ భూములకు, సాగులోలేని భూములకు, కొండలు, గుట్టలతో




పాటు, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూములు, ఫామ్ హౌజ్ లకు కూడా ధనవంతులైన వారికి రైతు బంధు అందిందన్న విమర్శలతో రైతు భరోసా ను కేవలం అర్హులకే పరిమితం చేయాలని ప్రభుత్వం భావించింది. కానీ, రుణ మాఫీ కార్యక్రమంతో రైతు భరోసా అటకెక్కినట్లు కనిపిస్తోందన్న అభి ప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతు భరోసా అందాల్సిన రైతుల సంఖ్యపై వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చింది. ఉమ్మడి నల్గొండ పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో 11.10లక్షల మంది రైతులు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తంగా 21 లక్షల ఎకరాల సాగు భూమికి సాయం అందాల్సి ఉంది.నల్గొండలో 5.50లక్షల మంది రైతులు, సూర్యాపేట జిల్లాలో 3.50లక్షల మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.10లక్షల మంది రైతులు పంట పెట్టుబడి సాయం రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో రైతు బంధు కింద పెట్టుబడి సాయం అందించడానికి ఎలాంటి పరిమితి (సీలింగ్) లేదు. కానీ, రైతుభరోసాలో 5, 10, 15 ఎకరాల కేటగిరీలుగా విభజించి నట్లు చెబుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదకొండు సార్లు రైతు బంధు అందించారు. కాగా, ఉమ్మడి జిల్లాకు రూ.1450 కోట్ల బడ్జెట్ అవసరం అయ్యేది. ఇపుడు కొత్త ప్రభుత్వం ఎకరాకు రూ.7500 సాయం అందించనున్న కారణంగా జిల్లా రైతు భరోసా కోసం రూ.2175 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు. అంటే ప్రతీ సీజన్ కు అదనంగా రూ.725 కోట్లు అదనంగా అవసరం పడుతోంది.దీంతో రైతుల ఖాతాలను వడబోసి, అర్హులను గుర్తించే పనిని జరుగుతోంది. రైతు బంధు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ ఇప్పటికే నివేదిక కూడా అందించింది. నిదుల కొరత లేదా, రైతు రుణ మాఫీపైన మాత్రమే దృష్టి పెట్టడం వల్ల రైతు బంధు కింద పంట పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం జరుగుతోందని అనిపిస్తోందని, వ్యవసాయ సీజన్ పూర్తయ్యాక సాయం అందిస్తారా అన్న ప్రశ్నలు రైతు సంఘాల నుంచి ప్రశ్నలు వస్తున్నాయి.

# గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం నుంచి నరేందర్ రెడ్డి?

**కరీంనగర్ :** విద్యా కుసుమం రాజకీయాల్లోకి అడుగు పెడుతుందని వావిలాల నరేందర్ రెడ్డి ప్రకటించారు. పుట్టి పెరిగిన జగిత్యాలలో తొలి రాజకీయ ప్రకటన చేశారు. ట్యూటర్‌గా మొదలైన ప్రస్థానం.. 34 ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా సాగిందని.. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతగా కొనసాగుతు న్నానని చెప్పారు.ఉత్తర తెలంగాణకు గర్వ కారణంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు ఉన్నాయని నరేందర్ రెడ్డి వివరిం చారు. కేజీ నుండి పీజీ వరకు పూర్తి స్థాయిలో అవగాహన ఉందని.. విద్యార్థులు వారి పేరెంట్స్, శ్రేయోభిలాషుల సూచన మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. శాసన మండలిలో తన వాయిస్ వినిపిస్తానని, ఏ పార్టీకి సంబంధం లేకుండా పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నానని నరేందర్ రెడ్డి వెల్లడించారు. 3 తరాల జనరేషన్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్నానని, అందరికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ.. రాజకీయ వేత్తగా ఎదగాలని అనుకుంటున్నట్టు వివరించారు. రాజకీయాల్లోకి వచ్చినా.. విద్యా వ్యవస్థను వదిలేది లేదన్నారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు యధావిధిగా కొనసాగిస్తూ.. రాజకీయంగా రాణిస్తూ రెండు రంగాల్లో డ్యూయల్ రోల్ పోషిస్తానని స్పష్టం చేశారు.2018లో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలిసారిగా రాజకీయ రంగప్రవేశం చేసిన నరేందర్ రెడ్డి.. గాంధీభవన్ లో చేరిన తర్వాత కరీంనగర్ లోనూ భారీ ప్రదర్శన చేపట్టారు.



ఆ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు ఖాయమని హామీ లభించడంతో.. నరేందర్ రెడ్డి అందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అనూహ్యంగా పొన్నం ప్రభాకర్ పోటీలో నిలువాల్సి రావడంతో నరేందర్ రెడ్డి తప్పుకున్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వచ్చారు. రాజకీయ పార్టీలన్నింటితోనూ నరేందర్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్నా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ బరిలో నిలువాలని యోచిస్తున్నారు.నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజారెడ్డి కరీంనగర్‌లో పేరొందిన వైద్యురాలు. దీంతో వైద్య వర్గాల నుంచి తమకు సహకారం లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. దశాబ్దాలుగా కరీంనగర్ లో వైద్యరంగంలో సేవలందిస్తున్న డాక్టర్ వనజారెడ్డి.. తనకున్న పరిచయాలు, సన్నిహితులు, సిబ్బంది సహకారం కూడా రాబట్టుకోవచ్చని ఆశిస్తున్నారు.1991 నుంచి ఇప్పటి వరకు 33 సంవత్సరాల పాటు లక్షన్నరకు పైగా విద్యార్థులు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదువుకున్నారు. వారు ఉన్నత స్థాయిల్లో ఉన్నారు. 90 శాతానికి పైగా గ్రాడ్యుయేట్లు ఉండటం సహజమైనందున పూర్వ విద్యార్థులందరూ కూడా తనకు మద్దతునిస్తారనే విశ్వాసాన్ని నరేందర్ రెడ్డి వ్యక్తం చేస్తున్నారు. అదే సమయం లో నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్న టీచర్లు, సిబ్బంది అండగా నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయా ప్రాంతాల వారీగా ఉపాధ్యాయులు, తన సన్నిహితులతో సమావేశాలు జరుపుతున్నారు. నరేందర్ రెడ్డి తన అభ్యర్థిత్వం పట్ల సానుకూలత వ్యక్తమైన తర్వాతనే పోటీకి సిద్ధపడ్డారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం దక్కితే.. ఆ పార్టీ పరంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల సహకారంతో మరింత మద్దతు లభించే అవకాశం ఉంది. కూడా అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రెడ్డి సామాజికవర్గానికి మొదటి నుంచి తనవంతుగా సహాయసహకారాలు అందిస్తుండతన పేరిట వివిఎన్ఆర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి.. పలు సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు నరేందర్ రెడ్డి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తనకు వీలైనంత మేరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రానున్న కాలంలో తన ఫౌండేషన్ ద్వారా అత్యధిక ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందించే దిశగా నరేందర్ రెడ్డి కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నారు.

# తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా సాంకేతిక విద్యామండలి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి త్వరలోనే యూనివర్సిటీగా మారనుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. రాష్ట్రంలోని పాలిటె క్నిక్ కాలేజీల పర్యవేక్షణ కోసం ఏర్పాటుచేసిన సాంకేతిక విద్యామండలిని వర్సిటీగా మారనుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కాలేజీలుగా హోదా పెంచిన నేపథ్యంలో.. ప్రత్యేకంగా ఆ కళాశాలల నియంత్రణకు ఓ యూనివర్సిటీ అవసరమని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఇప్పటికే గుజరాత్‌లో పనిచేస్తున్న సాంకేతిక విశ్వవిద్యాలయంపై విద్యాశాఖ అధ్యయనం చేసింది.రాష్ట్రంలో ప్రస్తుతం 173 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 140 వరకు జేఎన్‌టీయూ-హైదరాబాద్ పరిధిలో ఉండగా.. మరో 15 కళాశాలలకు ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో నడుస్తున్నాయి. ప్రభుత్వం ఇటీవలే వికారాబాద్ జిల్లాలోని కోస్గి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజిగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ విద్యాసంవత్సరం నుంచే ఈ కళాశాల అందుబాటులోకి వచ్చింది. దీంతోపాటు మరో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఇంజినీ రింగ్ కళాశాలలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 2025-26వ విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

**ఎస్‌బీటెట్ పరిధిలో 114 పాలిటెక్నిక్‌లు..**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ పరిధిలో ప్రస్తుతం 57 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు, 57 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి. అయితే ఇంజినీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ ఇచ్చే అధికారం ఆ బోర్డుకు లేదు. ఈ కారణంగా టెక్నికల్ బోర్డును వర్సిటీగా మారిస్తే భవిష్యత్తులో ఎన్ని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలొచ్చినా సమస్య ఉండదని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. జేఎన్‌టీయూహెచ్‌పై తగ్గనున్న భారం.. టెక్నికల్ బోర్డును యూనివర్సిటీగా మార్చడంతో.. జేఎన్‌టీయూహెచ్‌పై పనిభారం తగ్గనుంది. జేఎన్‌టీయూహెచ్ కింద ప్రస్తుతం 140 వరకు ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు 80 వరకు ఫార్మసీ కళాశాలలు, మరో 94 మేనేజ్‌మెంట్ కళాశాలలతోపాటు వర్సిటీ కళాశాలలు మరో 8 ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఈ కాలేజీలకు మరిన్ని వస్తే.. యూనివర్సిటీపై భారం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గుజరాత్‌లోనూ టెక్నికల్ యూనివర్సిటీ (ఏజు) పనిచేస్తోంది. అదే తరహాలో ఇక్కడా సాంకేతిక విద్యా మండలిని తెలంగాణ టెక్నికల్ యూనివర్సిటీగా మారనుంది.

## తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ..

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ సెక్రెటరీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు, కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. పదవీ బాధ్యతల అనంతరం మహేశ్ కుమార్ గౌడ్?కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందలు తెలిపారు.

ఈ ఏడాది జులై 7న అప్పటివరకూ టీపీసీసీ చీఫ్‌గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పదవీ కాలం ముగిసింది. దీంతో ఆ స్థానం కోసం పలువురు సీనియర్ నేతలు పోటీ పడ్డారు. వీరిలో కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు బలంగా వినిపించాయి. వీరంతా పదవి కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయితే అనూహ్యంగా పార్టీ అధిష్ఠానం మహేశ్ కుమార్ గౌడ్ పేరు ప్రకటించింది. ఆయన నియామకాన్ని తెలియజేస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ప్రకటన సైతం విడుదల చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మహేశ్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్‌గా పగ్గాలు చేపట్టారు.

## పరిపాలన మీకు మాత్రమే తెలుసని అనుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

ఉండకూడదని కేటీఆర్ కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా? తెలంగాణలో శాంతిభద్రతలపై ఏంచేయాలో మాకు తెలుసు... పరిపాలనా సామర్థ్యం మీకు మాత్రమే ఉందని అనుకోవద్దు... మీకంటే మెరుగ్గా పాలించే సత్తా మాకుంది అని స్పష్టం చేశారు. హైదరాబాదులో గణేశ్ మహా నిమజ్జనానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, సంతృప్తికర వాతావరణంలో నిమజ్జనం చేయడానికి తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. నిమజ్జనం రోజున సచివాలయం కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తుందని తెలిపారు. గతంలో నిమజ్జనం రోజున సచివాలయం మూతపడేదని, నిమజ్జనం వేళ బీఆర్ఎస్ వాళ్ల గురించి మాట్లాడడం కూడా అనవసరం అని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఏదైనా ఉంటే... గణేశ్ నిమజ్జనం తర్వాత చూసుకుందామని విపక్షాలకు తేల్చి చెప్పారు. 18వ తేదీ వరకు రాజకీయ వ్యాఖ్యలకు దూరంగా ఉందామని పిలుపునిచ్చారు. గణేశ్ నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని, అప్పటివరకు సంయమనంతో ఉందామని అన్నారు. రేపు (సెప్టెంబరు 16) కరీంనగర్ లో గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో, మానకొండూరు చెరువు వద్ద ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ నేడు పరిశీలించారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

## పదుల సంఖ్యలో ఆశావహులు

-మొదటిపేజీ తరువాయి

మంత్రులు ఉన్నారు. ఇంకా ఆరు ఖాళీలు ఉండగా, ఆశావహులు భారీ క్యూలో ఉన్నారు. ఎలాగైనా మంత్రి పదవి కైవసం చేసుకుని బుగ్గ కారులో తిరిగేయాలని తహతహలాడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దల ఆశీస్సుల కోసం హైదరాబాద్, ఢిల్లీ మధ్య చక్కర్లు కొడుతున్నారు. కులం, బలం, ప్రాంతం వంటి లెక్కలన్నీ వివరిస్తూ తమ అర్హతలను పరిశీలించాల్సిందిగా వేడుకుంటున్నారు. దీంతో ఆశావహుల్లో వడపోతకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధిష్టానంతో సంప్రదిస్తున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం మంత్రి వర్గంలో ఉమ్మడి ఆదిలాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాల నుంచి ఎవరికీ ప్రాతినిధ్యం లేదు. ఈ విస్తరణలో ఆయా జిల్లాలకు కేబినెట్ ప్రాతినిధ్యం ఇవ్వాలని భావిస్తున్నారు సీఎం. దీంతోపాటు ఆరు బెర్తుల్లో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అవకాశమిచ్చేలా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కేబినెట్ రేస్‌లో రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి వివేక్ సోదరులు, ఎడ్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్ రావు ఆశలు పెట్టుకున్నారు. ఇక నిజామాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డికి దాదాపు బెర్త్ కన్ఫామ్ అయ్యిందన్నది టాక్. నల్గొండ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ పోటీ పడుతుండగా.. హైదరాబాద్ నుంచి దానం నాగేందర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. వీరిలో ఎవరికి హైకమాండ్ కటాక్షం దక్కుతుందన్న చర్చ సాగుతోంది.

## బీజేపీ, బీజేఎల్పీ మధ్య విబేధాలు...

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర బీజేపీలో నిప్పుల కుంపటి మళ్లీ రాజుకుంటుంది. ఇప్పటికే కొత్త, పాత నేతల పంచాయతీ పార్టీ కార్యాలయం దాటి.. జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోతుందని టాక్ నడుస్తోంది. ఇక తాజాగా పార్టీ రాష్ట్ర నేతలకు, బీజేఎల్పీకి మధ్య మరోసారి వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకత్వం పూర్తిగా కమ్యూనికేషన్ లేకుండా పోయిందనే ప్రచారం జరుగుతోంది. రేపో మాపో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన ఉంటుందనే ప్రచారం కొనసాగుతున్న తరుణంలో ఎవరికి ఆ పదవి దక్కుతుందనే విషయంపై ఇప్పటికీ ఎవరికీ క్లారిటీ లేకపోవడం సర్వత్రా అనుమానాలకు దారి తీస్తోంది.ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి.. కేంద్ర మంత్రిగా, జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జీగా అదనపు బాధ్యతలు మోస్తున్నారు. అది చాలదన్నట్టు, రాష్ట్ర పార్టీ వ్యవహారాల్లో కొంత మంది నేతలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ.. వారితోనే అన్నీ చేయిస్తున్నారన్న విమర్శలు కిషన్‌రెడ్డిపై వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్ష పదవి ఎట్టి పరిస్థితుల్లో వలస నేతలకు దక్కకూడదని కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారనే వాదనలు సొంత పార్టీలోనే బయటపడుతున్నాయని చర్చించుకుంటున్నారుబీజేఎల్పీ లీడర్‌గా వున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డితో పాటు.. కొంత మంది ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తున్నారనే ఆరోపనలు సైతం పుట్టుకొస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే జరుగుతున్న పరిణామాలకు ప్రత్యక్షంగా కిషన్ రెడ్డి కనిపించకపోయినా.. ఆయన అనుచరవర్గం కొంత మంది పాత్ర మాత్రం స్పష్టంగా కనిపిస్తుందంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలను.. పార్టీ ఆఫీసులోని నేతలు లైట్ తీసుకుంటున్నాని జోరుగా చర్చ జరుగుతోంది. గెలిచిన 8 మంది ఎంపీల్లో కూడా ఇద్దరు తప్ప.. మిగతా వారు వేరే పార్టీల నుంచి చేరిన వారే కావడంతో.. వారిని కూడా లెక్కలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయిఅంతే కాకుండా బీజేపీ ప్రజా ప్రతినిధులు ఎవరూ.. పార్టీ రాష్ట్ర కార్యాలయం మెట్లు ఎక్కడానికి కూడా ఇష్ట పడటం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. కిషన్ రెడ్డి, లక్ష్మణ్ మీడియా సమావేశాలు తప్ప ఇంకెవరికీ పార్టీ ఆఫీసులో సమావేశం పెట్టేందుకు వీల్లేకుండా అంక్షలు విధించారని.. పార్టీ ఇన్ సైడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. మీడియా సమావేశం నిర్వహించాలంటే ఎంత పెద్ద లీడరైనా సబ్జెక్ట్ ఏంటో ముందే చెప్పి.. సబ్జెక్ట్ నచ్చితే ఓకే లేదంటే లేదు అనే రీతిలో పరిస్థితి మారిందని అనుకుంటున్నారు. పార్టీలో ఏం చెప్పాలన్న, ఏం మాట్లాడలన్న, అధ్యక్షుల వారే చెప్పాలి, లేదా జనరల్ సెక్రటరీలు మాత్రమే చెప్పాలి అన్నట్టు వ్యవహారం నడుస్తోందని నేతలు వారి సన్నిహితుల దగ్గర వాపోతున్నారట. అందుకే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి తన మకాం అసెంబ్లీకి మార్చుకున్నారని కూడా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.రాష్ట్ర బీజేపీ నేతలు ఏలేటిని టార్గెట్ చేసి.. ఆయనను పార్టీ కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ అవ్వనివ్వకుండా అడ్డుపడుతున్నారనే టాక్ వినిపిస్తోంది. పార్టీ చేసే ఏ కార్యక్రామాల్లోనూ బీజేఎల్పీ నేతకు పిలుపు ఉండదని.. కనీసం ఫ్లెక్సీల్లో కూడా ఆయన ఫోటో వేయడం లేదని ఏలేటి వర్గం ఆరోపిస్తోంది. ఇదంతా పలువురు సీనియర్ నేతలు కావాలనే చేస్తున్నారని ఏలేటీ వర్గం మండిపడుతుంది. కిషన్ రెడ్డికి తెలియకుండా ఇదంతా జరుగుతోందా.. లేక కిషన్ రెడ్డే ఇదంతా చేయిస్తున్నారా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.తాజాగా జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలోనూ బీజేఎల్పీ నేతకు ప్రయార్టీ ఇవ్వలేదని వాపోతున్నారు. ఎమ్మెల్యేలంతా కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను పర్యటిస్తామని.. అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డికి ఫోన్ చేసినా.. కనీసం స్పందించలేదని ఎమ్మెల్యేలు గుర్రుగా ఉన్నారట. ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యాలయంలో ఉంటూ అందర్నీ డామినేట్ చేయాలని చూస్తున్నారని బీజేపీ వర్గాలు మండిపడుతున్నాయి.ఈ క్రమంలోనే అసెంబ్లీలో బీజేఎల్పీ మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. ఃఏఒఖ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో.. పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బీజేపీ ఎంపీలు హాజరయ్యారు. బీజేపీ మెంబర్షిప్ డ్రైవ్ వేగవంతం సహా పలు కీలక అంశాలపై మీటింగ్ లో చర్చించినట్టు తెలుస్తోంది. మరి ఈ మీటింగ్ పట్ల బిజెప్‌ఈ సీనియర్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.అంతర్గత విభేదాలతో రాష్ట్ర బీజేపీకి గట్టి దెబ్బ తగిలే ఛాన్స్ ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ముదురుతున్న నేతల తీరుతో రాష్ట్ర బీజేపీ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

## సంపాదకీయం

# రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ.అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్.2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ధి పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

# వైవిధ్యభరితం.. వామనావతారం

"సంభవామి యుగే యుగే"... ధర్మ సంస్థాపనకోసం అవసరమైన సందర్భాల్లో అవతరిస్తూనే ఉంటా'నని శ్రీమహావిష్ణువు అభయ ప్రదానం చేశాడు. ఆ పరంపరలో ఆవిష్కారమైనది...వామనుడు లేదా త్రివిక్రముడు, హిందూ పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు యొక్క దశావతారాలలో ఐదవ అవతారం. భాద్రపద శుద్ధ ద్వాదశి నాడు అదితి, కశ్యపుల కుమారుడిగా శ్రీహరి వామన మూర్తిగా అవతరించాడు. దీన్ని వామన ద్వాదశిగా, విజయ ద్వాదశిగా వ్యవహరిస్తారు. సృష్టిలోని జీవావరణంలో జీవులు సూక్ష్మ రూపం నుంచి మహా భారీకాయం వరకు వైవిధ్య భరితంగా గోచరమవుతాయి. ఈ అణుత్వం, మహారూపాలు పరస్పర విరుద్ధమైనవి. కానీ, ఆ వైవిధ్యం ఆత్మ, పరమాత్మల విషయంలో లేదని వేదోక్తి. ఆత్మ అణువు కంటే సూక్ష్మమైనది, మహత్తరమైనది. అది ఎంత సూక్ష్మమైనదో, అంత స్థూల మైనదని కఠోపనిషత్తు ప్రకటించింది. వామనావతార నేపథ్యం ఇదే! దేవాసుర యుద్ధంలో ఇంద్రునితో ఓడి పోయిన బలి, రాక్షస గురువైన శుక్రాచార్యుల దయ వలన బ్రతికి, గురూపదేశంతో విశ్వజిత్‌యాగం చేసి బంగారు రథము, మహా శక్తివంతమైన ధనుస్సు, అక్షయ తూణీరములు, కవచము, శంఖములు పొందుతాడు. బలగర్వితుడై ఇంద్రుని మదమణి చేందుకు, రాక్షసుల నందరినీ ఒకచోటచేర్చి, యుద్ధమునకు సంసిద్ధం చేసి అమరావతిపై దండెత్తుతాడు. ఆ దుర్భర దానవ శంఖా విర్భూత ధ్వనులు నిండి, విభుదేంద్ర వధూగర్భములు పగిలి, లోపలి శిశువులు ఆవురని ఆక్రోశించుచుండ, దేవతలు బృహస్పతి వచనములు విని అమరావతి వీడి పారిపోయారు. దేవతల దుస్థితిని చూసి, సుర మాత అదితి, తన భర్తయైన కశ్యప బ్రహ్మను వేడుకున్నది. అంతట కశ్యపుడు అదితికి పయోభక్షణ వ్రతాన్ని ఉపదేశిస్తాడు. ఆమె ఫాల్గుణ మాసం, శుక్లపక్ష పాడ్యమి నుంచి 12 రోజులు హరి సమర్పణంగా వ్రతం చేసి భర్తను చేరగా, భగవ దంశతో, శ్రవణ ద్వాదశి (శ్రవణ నక్షత్రంతో కూడిన భాద్రపద బహుళ ద్వాదశిని శ్రవణ ద్వాదశి అంటారు), ఆనాడు శ్రోణ అభిజిత్ సంజ్ఞాత లగ్నంలో, రవి మధ్యాహ్నమున చరించు నప్పుడు, గ్రహ తారా చంద్ర భద్రస్థితిలో వామనుడు జన్మించాడు. వామనుడు పుట్టినప్పుడు శంఖ, చక్ర, గదా కమల కలిత, చతుర్భుజునిగా, బిశంగ వర్ణ వస్త్రాలతో, మకర కుండల మండిత గండ భాగుడై, శ్రీ విరాజిత లోలంబ, కదంబ వనమాలిగా సమస్త అలంకారాలతో, నిఖిల జన మనోహరుడిగా అవతరించాడు. రూపాంతరంబున తన దివ్య రూపాన్ని ఉపసంహరించుకొని, కపట వటుని వలె, ఉపనయ వయస్కుండై వామన బాలకుడయ్యాడు. బృహస్పతి యజ్ఞోపవీతాన్ని ఇచ్చాడు. కశ్యప మహర్షి మొలత్రాడు ప్రసాదించాడు .తల్లి అదితి కౌపీనాన్ని , భూమాత నల్లజింక చర్మాన్నీ , చంద్రుడు



దండాన్నీ , గగనాధిష్ట దేవత ఛత్రాన్నీ , బ్రహ్మ కమండలువునూ , సరస్వతి అక్షమాలికనూ (జపం చేసే సమయాన జప సంఖ్యను లెక్కపెట్టుకోవడానికి ), సప్తర్షులు పవిత్రలను ( కుశలను /దర్భలు ) వామన మూర్తికి బహూకరించారు . స్వయంగా సూర్య భగవానుడే గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించాడు.వామనుని చూసి జనులు గుజగుజలు పోవుచూ, గజిబిజి పడుచూ, కలకలములై ఎవరీ పొట్టి బాలుడు? శివుడా? హరియా? బ్రహ్మయా? సూర్యుడా? అగ్నియా? ఈ బ్రహ్మచారి ఎవరు? అని విస్మయం చెందారు. కొందరితో చర్చించుచూ కొందరితో జటలు చెప్పుచూ, గోష్ఠిలో పాల్గొనుచూ, తర్కించుచు, ముచ్చటలాడుచు, నవ్వుచూ అనేక విధంబుల అందరికీ అన్ని రూపులై వినోదించుచూ, వెడవెడ నడకలు నడుచుచూ, బుడి బుడి నొడువులు నొడుచుచు, జిడిముడి తడబడగ, వడుగు రాజును సమీపించి "స్వస్తి ! జాగత్త్రయీ భావన శాసన కర్తకు! హాసమాత్ర విధ్వస్త నిలింప భర్తకు, ఉదారపద వ్యవహర్తకు, మునీంద్ర స్తుత మంగళాధ్వ విధాన విహర్తకు, దానవ లోక భర్తకు స్వస్తి అని దీవించెను. బలి అతనికి సముచితాదరమిచ్చి గౌరవించి...వడుగా ! ఎవ్వరి వాడవు? నీకేమి కావలయును కోరుకొమ్మన్నాడు. "ఒంటి వాడను నేను. నాకు ఒకటి, రెండడుగుల మేర యిమ్ము . అయినను అడుగ మంటివి కనుక అడిగితిని. దాత పెంపు సొంపు తలపవలెను గదా! కావున నాకు మూడడుగుల నేలనిమ్ము, చాలు అని మాయా వడుగు పలికెను. ఆ వామనుడిని విష్ణువుగా గుర్తించిన శుక్రుడు బలి చక్రవర్తిని వారించెను. బలి గురువుకు వినయముగా నమస్కరించి ...ఇచ్చెదనని పలికితిని. ఆడిన మాట తప్పను అన్నాడు. అప్పుడు శుక్రాచార్యుడు నీవిచ్చినచో అఖిలంబు పోవును. "ఇంతింతై...వటుడింతయై...అలా ధారా పరిగ్రహంబు చేసి, ఇంతితై వటుడింతయై, దానింతై, నభో వీధిపైనంతై, తోయద మండలాగ్రమున కల్లంతై, ప్రభారాశి పైనంతై, చంద్రునికంతయై, ధ్రువునిపైనంతై, మహర్వాటి పైనంతై, బ్రహ్మాండాంత సంవర్ధియై", సత్యపదోన్నతుడైన విష్ణువునకు అప్పుడే ఉదయించిన సూర్యబింబము మొదట గొడుగులా, తదుపరి శిరోరత్నమై, చెవి కుండలమై, మెడలోని ఆభరణమై, బంగారు కేయూరమై, కంకణమై వడ్డాణపు ఘంటమై, నూపుర ప్రవరమై, చివరకు పాదపీఠమై ఒప్ప అతడు బ్రహ్మాండము నిండినాడు – అని బమ్మెర పోతన భాగవతంలో పద్య రచన అద్భుతంగా చేశాడు. వారి జాక్షులందు, వైవాహికము లందు ప్రాణ విత్త మాన భంగమందు జకిత గోకులాగ్ర జన్మరక్షణ యందు బొంక వచ్చు.....తప్పు లేదు. అది పాపము కాదు. అని శుక్రాచార్యుడు వివరించెను. దానికి బలి చక్రవర్తి ..కారే రాజులు రాజ్యముల్ కలుగవే, గర్వోన్నతిం బొందరే వారేరీ? సిరి మూట గట్టుకొని పోవంజాలిరే? భూమిపై పేరైనంగలదే! శిబి లాంటి దాతల పేరు ఈనాటికీ స్థిరములైనవి కదా! భార్గవా! అని పలుకుతూ తన మాటను తోసి పుచ్చిన రాజును పదభ్రష్టునివి గమ్మని శుక్రాచార్యుడు శపించాడు. అయినను బలిచక్రవర్తి హరి చరణములు కడిగి, "త్రిపాద ధరిణిం దాస్యామి" అనుచు నీటిధార విడిచాడు. ఆ కలశములో సూక్ష్మకీటక రూపమున చేరి శుక్రాచార్యుడు నీటిధారను ఆప బోయాడు. అప్పుడు హరి కుశాగ్రముతో కలశ రంధ్రమును బొడువగా కన్ను పోగొట్టుకొని శుక్రాచార్యుడు ఏక నేత్రుడయ్యెను. "పుట్టి నేర్చుకునెనో, పుట్టక నేర్చెనో.. ఈ పొట్టి వడుగునకీ చిట్టి బుద్ధులెట్లబ్బెనో, ఈతని పొట్టనిండా అన్నీ భూములే.. అని నవ్వుతూ మూడడుగుల నేలను బలి వడుగుకు దానమిచ్చెను.ఒక పాదంబులో భూమిని కప్పి, దేవ లోకమును రెండవ పాదమున నిరోధించి, జగములెల్ల దాటి చనిన త్రివిక్రముడు మరల వామనుడై బలి నవలోకించి నా మూడవ పాదమునకు స్థలము జూపమన్నాడు. అప్పుడు బలి వినయముతో నీ తృతీయ పాదమును నా శిరమున ఉంచమని వేడుకొనగా సమ్మతించిన హరి బలిని ఆశీర్వదించి, ప్రహ్లాదునితో సుతల లోకమునకు పంపి, తానే ఆలోకమునకు ద్వారపాలకు డాయెను. బలి నడిగి సంపాదించిన లోకము లను తన సోదరుడైన ఇంద్రున కిచ్చి సంతోషపరిచాడు శ్రీహరి. "ఛలయసి విక్రమణే బలి మద్భుత వామన పదనఖ నీరజ నతజన పావన కేశవ ధృత వామన రూప జయ జగదీశహరే" ౧ జయదేవుని దశావతార స్తోత్రము ఈ వామనా వతార గాథను విన్న వారు, చదివిన వారు సకల శుభాలను పొందుతారు.

# న్యాయ పోరాట యోధుడు ఏచూరి

కరుడుగట్టిన కామ్రేడ్, సీనియర్ కమ్యునిస్టు యోధుడు, మంచి రచయిత, కాలమిస్ట్, విద్యావేత్త, మహోన్నత వ్యక్తిత్వం మూర్తీభవించిన బడుగుల పక్షపాతిగా 72 ఏండ్ల సుదీర్ఘ జీవితాన్ని సామాజిక న్యాయ స్థాపనకు అంకితం చేసిన సిపిఐ- ఎం ఐదవ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ సమస్యతో ఢిల్లీ ఏయిమ్స్‌లో గత మూడు వారాలుగా వైద్యం తీసుకుంటూ నేడు అనగా 12 సెప్టెంబర్ 2024న తుది శ్వాస విడవడంతో దేశవ్యాప్త పౌర సమాజం, ముఖ్యంగా కమ్యునిస్టు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దుఃఖ సాగరంలో మునిగి పోతున్నారు. భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పార్లమెంటరీ పార్టీ నాయకుడు, దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఏచూరి సీతారామ్ 12 ఆగష్టు 1952న ప్రభుత్వ అధికారిణి ఏచూరి కల్పకం - ఇంజనీర్ సర్వేశ్వర సోమయాజీ దంపతులకు మద్రాసులోని తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ప్రముఖ సంఘ సంస్కర్త దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ శిష్యురాలిగా తల్లి కల్పకం నేర్పిన సామాజిక న్యాయ బాధ్యతలను అర్థం చేసుకున్నారు. ఆమె సోదరుడు పూర్వ ఐఏఎస్ అధికారి, చీఫ్ సెక్రటరీ మోహన కందా మేనల్లుడుగా సీతారామ్ రాజకీయాల పట్ల చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకున్నారు. హైదరాబాదు 'ఆల్ సేయింట్స్ స్కూల్'లో మెట్రిక్యులేషన్ పూర్తి చేసిన సీతారామ్ ఏచూరి 1967-69 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కారణంగా 'నిజామ్ కాలేజీ'లో పియూసీని వదిలి తదనంతర విద్యా భ్యాసం ఢిల్లీలో కొనసాగింది. 1970లో డిల్లీ 'ప్రెసిడెంట్ ఎస్టే ట్ స్కూల్'లో సిబిఎస్సీ చదివి పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రథ మ ర్యాంకు సాధించి, ఢిల్లీ యూనివర్సిటీ 'సేయింట్ స్టీఫెన్స్ కాలేజీ'లో బి ఏ ఆనర్స్ (ఆర్థిక శాస్త్రం), 'జె ఎన్ యూ'లో ఎం ఏ ఎకనమిక్స్ ప్రథమ శ్రేణిలో పట్టాలు పొందారు. 1975లో సిపిఐ-ఎంతో చేరి ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితిలో నిరసనల్లో పాల్గొని అరెస్టు కావడంతో జెఎన్‌యూలో రీసెర్చ్ స్కాలర్‌గా పిహెచ్‌డి పూర్తి చేయలేక పోయారు. వీసా మజుందార్ గారి కూతురును వివాహమాడి కొన్నాళ్లకు విడాకులు తీసుకొని సీమా చిస్తీని(బిబిసి డిల్లీ ఎడిటర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రెసిడెంట్ ఎడిటర్) రెండవ వివాహం చేసుకున్నారు. హిందూస్తానీ టైమ్స్ పత్రికలో సంపాదకీయ వ్యాసాలు రాయడంలో మన సీతారామ్ మేధో సంపత్తిలో దిట్ట అని నిరూపించుకున్నారు. 34వ ఏట కుమారుడు అశీష్ 2021లో కరోనాతో మరణించగా, కుమార్తె అఖిల హిస్టరీ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు. 50 ఏండ్ల క్రితం జెఎన్‌యూలో విద్యార్థి నాయకుడిగా రాజకీయ జీవితం ప్రారంభించిన సీతారామ్ విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, తదనంతరం జాతీయ అధ్యక్షు డిగా తన నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. 1970ల్లో జెఎన్‌యూ పర్యటనను వ్యతిరేకించి నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి యూనివర్సిటీ విద్యార్థుల కోరికలు వినిపిస్తూ రాజీనామా చేయాలని ముందుండి ధైర్యంగా పోరాడారు. జెఎన్‌యూ ఎన్నికల్లో మూడు సార్లు గెలిచి అధ్యక్షుడిగా నాయకత్వ పటిమ చూపారు. 1975లో సిపిఐ-ఎంతో చురుకైన కార్యకర్తగా చేరి 1984లో సిపిఐ-ఎం సెంట్రల్ కమిటీలో సభ్యుడిగా ఎదిగారు. 1985లో సిపిఐ-ఎం కాంగ్రెస్, 1988లో సెంట్రల్ సెక్రటేరియట్, 1992లో సిపిఐ-ఎం పొలిట్‌బ్యూరోలకు ఎన్నికైనారు. 1996లో యూపిఏ కూటమి ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. 19 ఏప్రిల్ 2015 నుంచి నేటి వరకు సిపిఐ-ఎం ప్రధాన కార్యదర్శిగా అమూల్య సేవలు అందించారు. 2015 - 17 వరకు పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఇటీవల ఏర్పడిన 'ఇండియా కూటమి' నిర్మాణంలో ప్రధాన భూమిక నిర్వహించిన ఏచూరి పలు పార్టీలను ఏకతాటిపైకి తేగలిగారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా, రాహుల్ గాంధీలతో సత్సంబంధాలను కలిగిన ఏచూరి తీరును స్వంత సిపిఐ-ఎం పార్టీ నాయకులే కాకుండా కాంగ్రెస్ నాయకుల విమర్శలు కూడా ఎదుర్కొన్నా రు. 2017లో రాజ్యసభలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవా ర్డు, అత్యంత ప్రతిభ కలిగిన రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేయగల ఆకర్షణీయ వ్యక్తిత్వం స్వంతం చేసుకున్న ఏచూరి సీతారామ్ నిజాయితీకి ప్రతిరూపంగా కమ్యునిస్టు భావాలను ఆకళింపు చేసుకున్న చురుకైన వ్యక్తిగా దేశ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేశారు. తన మరణానంతరం తన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి (ఏయిమ్స్ - ఢిల్లీ) దానం చేయాల్సిందిగా కోరుకున్న ఏచూరి సీతారామ్ ప్రదర్శించిన విలువలు, నడిచిన సన్మార్గం మనందరికీ జీవిత పాఠం కావాలి, వారి అడుగు జాడల్లో మనం నడిచి వారి ఆత్మకు శాంతి చేకూర్చడానికి ప్రయత్నిద్దాం. ప్రముఖ కామ్రేడ్స్ సుర్జిత్ సింగ్, జ్యోతి బసు లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొన్న ఏచూరి చూపిన రాజకీయ పరిపక్వత, నైతిక ప్రవర్తన, నీతి నియమాలకు పట్టం కట్టిన అర్థ శతాబ్దపు జీవన ప్రస్థానం నేటి యువభారతానికి, ముఖ్యంగా కుళ్లిన రాజకీయ వ్యవస్థకు దారి దీపం కావాలని కోరుకుందాం.

# గెస్ట్ లెక్చరర్లను ఆదుకోవాలి!

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేక అరిగోస పడుతున్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్స్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతి రిక్రూట్‌మెంట్ సిస్టంకు స్వస్తి పలికి, గెస్ట్ (అతిథి) సిస్టంలో అధ్యాపకుల రిక్రూట్‌మెంట్‌కు నోటిఫికేషన్ జారీ చేసింది ప్రభుత్వం.ఈ పోస్టుకు త్రీమెన్ కమిటీల ద్వారా డెమో లేదా ఇంటర్వ్యూ నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరిగింది. అయితే గత పదేళు ్లగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి పాటుపడుతూ, నిరుపేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తూ వచ్చిన అతిథి అధ్యాపకుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. ప్రతి సంవత్సరం ఇంటర్ కళాశాలలు జూన్ నెలలో ప్రారంభం అవుతాయి. కానీ ఆ విద్యార్థులకు బోధించే గెస్ట్ ఫ్యాకల్టీనీ ఆటో రెన్యువల్ చేయకుండా, ఒక సంవత్సరం జూలైలో, మరో సంవత్సరం ఆగస్టులో అధికారులకు ఇష్టం ఉన్నట్టు విధుల్లోకి తీసుకొని నెలంతా బోధించిన పీరియడ్‌ల ప్రకారం ఒక్కో పిరియడ్‌కు రూ. 390 చొప్పున, నెలకు 72 పిరియడ్‌ల కు రూ. 28,080 మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ వేతనాన్ని సైతం ప్రతి నెలా కాకుండా, మూడు, నాలుగు నెలలకు ఒకసారి చెల్లించడం జరుగుతుంది. ఇక ఇతర ఉద్యోగులకు పండగ సెలవులు వస్తే సంబరం, కానీ గెస్ట్ లెక్చరర్లకు, వీరి కుటుంబాలకు మాత్రం ఉపవాసం. ఎందు కంటే పనిదినాలలో మాత్రమే వీరికి వేతనం వస్తుంది. ఈ సెలవులకు వీరికి పైసలురావు. అయినప్పటికీ గత పదేళ్లుగా అష్ట కష్టాలు పడుతూ వీరు కొనసాగుతున్నారు. రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకులతో సమానంగా రోజంతా పనిచేస్తూ, చాలీచాలని జీతాలతో తమ బతుకులను వెళ్లదీస్తూ, ఉద్యోగం ఒక్కటే దిక్కు అనే ఉద్దేశంతో పనిచేస్తున్నప్పటికీ, ప్రతి విద్యాసంవత్సరం ప్రభుత్వం వీరికి ఆటో రెన్యువల్ చేయకపోవడమే కాక, ఎలాంటి ఉద్యోగ భద్రతనూ కల్పించదు. ఒకవేళ రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులకు బదిలీలు జరిగాయంటే వీరు ఆ స్థానం నుండి వెళ్లిపోవాల్సిందే. రెగ్యులర్ అధ్యాపకులు లేని చోటే వీరి నియామకం జరుగుతుంది కాబట్టి విద్యాసంవత్సరం మధ్యలో బదిలీల వల్ల ఉద్యోగాలు పోయి, మధ్యలో వేరే ఉద్యోగం దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి . ఇక ఇప్పుడు ప్రభుత్వం టీజీపీఎస్సీ ద్వారా నియమించుకునే రెగ్యులర్ జూనియర్ లెక్చరర్ల ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. ఇదే జరిగితే మరికొద్ది రోజుల్లో వీరు ఉద్యోగాల నుండి వైదొలగవలసి వస్తుంది. దీంతో వీరు చేసిన పదేళ్ల శ్రమ వృధా అవ్వడమే కాకుండా, కుటుంబంతో సహా రోడ్డున పడాల్సిన పరిస్థితి. ఏళ్లుగా ఇదే ఉద్యోగంలో ఉండటంతో ఇప్పటికిప్పుడు ఉద్యోగం పోయి వేరే ఉద్యోగం చేయలేని పరిస్థితి.

సోమవారం 16 సెప్టెంబర్ 2024
అగ్నిధార

# సమస్యల పరిష్కారానికి కృషి

**నాయకుల మాయలో పడి మోసపోకండి.**

**కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తో కలిసి రండి.**

**కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.**

**సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ.**




అగ్నిధారన్యూస్,(రామగుండం): సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అనుబంధంగా ఉన్న సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కృషి చేస్తుందని, సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని కార్మికుల వద్దకు వచ్చే కొంత మంది నాయకుల పట్ల కాంట్రాక్టు కార్మికులు జాగ్రత్తగా ఉండాలని, ఎవరిని గుడ్డిగా నమ్మవద్దని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి కాంట్రాక్టు కార్మికులకు చెందిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కి, సింగరేణి సి అండ్ ఎం డి కి సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ద్వారా వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యంగా కార్మికుల కు హైపవర్ కమిటీ వేతనాలు, జీ.ఓ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మెడికల్ సౌకర్యం కల్పించాలని, సి.ఎం. పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, వారికి రక్షణ పరికరాలు అందించాలని తదితర హక్కుల కోసం యాజమాన్యం తో పోరా డుతున్నామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత సెప్టెంబర్ 9 న గుర్తింపు పత్రం ఇవ్వడం జరిగిందని, యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేయగానే అందులో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. సింగరేణి లో పని చేస్తున్న మహిళా కార్మికుల ను మెడికల్ టెస్ట్ ల గురించి ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి నిలిపి వేయడం జరిగిందని వారు తెలిపారు. కేవలం జనరల్ చెకప్ లు మాత్రమే చేయాలని, ఫిజికల్ చెకప్ లు చేయొద్దని యాజమాన్యం కు చెప్పడం జరిగిందని వారు తెలిపారు. మహిళా కార్మికుల మెడికల్ చెకప్ లో వారిని అగౌరవ పరిచే విధంగా వ్యవహరిస్తె ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని తెలిపారు. కొంతమంది అనుభవం లేని నాయకులు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాల పేరుతో ముందుకు వస్తున్నారని, వారితో ఏం కాదని, గతంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పేరున అనుభవం లేని నాయకులు 18 రోజులు సమ్మె చేయించి ఎలాంటి ఒప్పందం లేకుండానే కార్మికుల కు వేతన నష్టం కల్గించారని వారు తెలిపారు. ఇట్టి సమ్మె విషయం లో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రాతినిధ్యం వహించి కాంట్రాక్టు కార్మికుల కు ఇంకా నష్టం జరుగకుండా అధికారుల తో మాట్లాడి సమ్మె విరమింప చేశారని వారన్నారు. కనుక అనుభవం లేని నాయకుల మాయలో పడి కార్మికులు ఇబ్బందుల పాలు కావద్దని వారు పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తో మాట్లాడి సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కృషి చేస్తుందని వారు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు ఇప్పకాయల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనులు పరిశీలించిన మాజీ బీసీ కమిషనర్ ఆచారి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి పట్టణంలో బిజెపి మాజీ బీసీ కమిషనర్ తల్లోజి ఆచారి పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది ముందుగా హైదరాబాద్ టు నంద్యాల జాతీయ రహదారి పనులు కల్వకుర్తి పట్టణ సమీపంలో హైవే బ్రిడ్జి పనులను పరిశీలించి పనులను నాణ్యతతో శరవేగంగా చేయించాలని కాంట్రాక్టర్లతో మాట్లాడడం జరిగింది. కల్వకుర్తి పట్టణంలోని పలుగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలను సందర్శించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారిగాంధీ నగర్, విద్యా నగర్, లోని పలు గణేష్ మండపాలను మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సందర్శించి, గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆచారి ని ఘనంగా సత్కరించారు. ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆకాంక్షించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బీజేపీ పార్టీ సీనియర్ లీడర్ రాంభూపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాఘవేందర్, చందు ముదిరాజ్, కృష్ణ గౌడ్, అభిలాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బీజేవైఎం కన్వీనర్ మాయని రాజశేఖర్, శ్రీధర్,బాబీ, రవి రాథోడ్, ప్రశాంత్ నాయకులు ఉన్నారు.

# గ్రామ ప్రజలకు త్రాగు నీటి సమస్య పరిష్కారం



## మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : తలకొండపల్లి మండలంలోని పెద్దూర్ తాండ గ్రామ పంచాయితిలో త్రాగు నీటి సమస్య ఉండడంతో తండా ప్రజల ఇబ్బంది గురించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ , తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కి త్రాగు నీటి సమస్య గురించి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే అన్నగారు స్పందించి త్రాగు నీటి కోసం బోరు మోటరు కోసం జడ్పిటిసి నిధుల నుండి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, దేవుని పడకల్ మాజీ యంపిటిసి మూడవత్ రఘు నాయక్, మాజీ సర్పంచ్ మూడవత్ సక్రి కిషన్, మాజీ వార్డు మెంబర్లు కేతావత్ శ్రీను, మూడవత్ రవి, గ్రామ నాయకులు టిక్యా, మోత్యా, కిషన్ , జాను, బాలు, రవి, తావు బీల్యా, రవి, గ్రామ యువ నాయకుడు కేతావత్ సాయి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దూర్ తాండ గ్రామ ప్రజలు ఉప్పల వెంకటేష్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా తండాలో సేవాలాల్ మరియు మేరమ్మ యాడి గుడికి కావల్సిన ఇటుక సిమెంట్ ఇసుక అందజేయడం జరిగింది గ్రామ ప్రజల తరపునా ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గణేష్ మండపాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాంధీ నగర్, విద్యా నగర్, లోని పలు గణేష్ మండపాలను మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సందర్శించి, గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆచారి ని ఘనంగా సత్కరించారుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ , లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు . ఈ కార్యక్రమలో , బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్,రామచంద్ర రెడ్డి, అభిలాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ మాయని రాజశేఖర్, శ్రీధర్,బాబీ, రవి రాథోడ్, ప్రశాంత్ నాయకులు ఉన్నారు.


# ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు ఇటీవల ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి దివంగతులు ఆయన నేపథ్యంలో నిర్వహించిన 12 రోజుల కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా చింతకుంట మండలం దవాక్నాపూర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకున్నారు ఈ సందర్భంగా కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, ఏఐసీసీ కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మహా బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి ,జడ్పీ మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# నూతన పిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే



అగ్ని ధార న్యూస్,( రామగుండం): నూతనంగా తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదివారం గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్ తదితరులు ఉన్నారు

# చంద దుర్గయ్య సేవలు మరువలేనివి.




దుర్గయ్య 41వ వర్ధంతి సభ లో సిపిఐ, ఏఐటియుసి నాయకులు.

అగ్నిధార న్యూస్ ,( రామగుండం): సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ చంద దుర్గయ్య సేవలు మరువలేనివని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన దుర్గయ్య 41వ వర్ధంతి సందర్భంగా నాయకులు ముందుగా దుర్గయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు సిపిఐ, ఏఐటియుసి కి దుర్గయ్య చేసిన సేవలు కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సీనియర్ నాయకులు వేల్పుల నారాయణ, సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, దుర్గయ్య కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కుమారులు రఘు, శ్రీనివాస్, కూతుర్లు, కోడల్లు, మనుమలు, మనుమరాండ్ల తో పాటు సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి




## సీఐ ప్రవీణ్ కుమార్

అగ్నిధారన్యూస్,ధర్మసాగర్: నాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలో వివిధ గ్రామాల్లో సోమవారం నాడు నిర్వహించే వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పూర్తి చేయాలని, డీజే లు పెట్టకూడదని తెలిపారు. చిన్నపిల్లలను, ఈతరాని వారిని చెరువు లోపలికి దిగకుండా చూసుకోవాలని, జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత అట్టి వినాయక మండలి నిర్వాహకులదేనని అన్నారు.నిమజ్జన ఊరేగింపులో భక్తులు పోలీసులకు సహకరించలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# నూతన ఎస్ ఐకి సన్మానం



అగ్నిధారన్యూస్ '(సంగారెడ్డి )": సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.నారాయణ ను ఆదివారం పలువురు పెద్దలు, యువకులు కలిసి శాలువలతో సన్మానించి స్వాగతం పలకడం జరిగింది,ఈ సందర్భంగా ఎస్సై వారితో కాసేపు ముచ్చటించి పలు విషయాలను తెలుసుకుని,అలాగే ఎవరైనా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన తమకు తెలపాలని సూచించారు.

# అన్ని దానాలలో గొప్ప దానం అన్నదానం

## తలసాని కృష్ణారెడ్డి



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి): కల్వకుర్తి మండలం మార్చాల గ్రామం లో వినాయక చవితి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో, ప్రతిష్టించిన గణనాథుడి మండపంలోని అన్నదాన ప్రదాత రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ అన్న ప్రసాదాన్ని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. కులమతాలకతీతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అన్నారు. కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, వినాయక మండపం నిర్వాహకులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## వినాయకుని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న చైర్మన్ ఎడ్మ సత్యం



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : కల్వకుర్తి పట్టణంలోని వివిధ కాలనిలల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజ మరియు అన్నదానం కార్యక్రమాలలో పాల్గొన్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వారికి కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి,ప్రసాదం అందించారు.కార్యక్రమంలో, కౌన్సిలర్లు, నాయకులు, కాలనీ వాసులు, మండప నిర్వాహకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డూ వేలం



అగ్నిధార న్యూస్"( సంగారెడ్డి)' : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ లో ని శ్రీ రుక్మిణి పాండురంగ దేవాలయం లో విఘ్నేశ్వరుని గత సంవత్సరంలో వినాయకుని లడ్డు వేలంలో దామోదర్ రాజనర్సింహ వీరాభిమాని గ్రామ కాంగ్రెస్ పార్టీ వినయ్ కుమార్ లడ్డు 50,000 వేలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దామోదర్ రాజనర్సింహ అందోల్ ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దామోదర్ రాజనర్సింహ మంత్రిగా ఉండాలని కోరుకున్నానని అన్నారు. దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. కావున శ్రీ పాండురంగ దేవాలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక కమిటీ నిర్వాహకుల సభ్యులకు గత సంవత్సరంలో వేలంపాటలో లడ్డు దక్కించుకున్న 50 వేలు రూపాయలు ఇచ్చినారు. సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆదివారం వినాయకుడికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు, . మహిళలు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షునికి శుభాకాంక్షలు

### టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి.



అగ్నిధార న్యూస్,( రామగుండం): తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులుగా గాంధీభవన్లో ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో టిపిసిసి స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , రామగుండం కాంగ్రెస్ మహిళ లీగల్ సెల్ చైర్పర్సన్ గడమల్ల వరలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ. నూతన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గత 38 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ విద్యార్థి దశలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 1986లో నిజామాబాదు జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారన్నారు. 2013 –14 లో ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా, ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా 2018లో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ మ్యానిఫెస్టో కన్వీనర్ గా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2023లో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యునిగా ఉన్నారని తెలిపారు. జనవరి 2024లో శాసనమండలి సభ్యునిగా ఉంటూ, సెప్టెంబర్ 6 2024 నాడు నూతన టిపిసిసి అధ్యక్షులుగా నియమితులై సెప్టెంబర్ 15 నాడు గాంధీభవన్లో ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆమె ఆకాంక్షించారు. ఆమెతోపాటు లీగల్ సెల్ సభ్యులు, పలువురు న్యాయవాదులు ఉన్నారు.

## బీ జె పీ సభ్యత్వ నమోదు



అగ్నిధార న్యూస్ కమాన్పూర్ : కమాన్ పూర్ మండల కేంద్ర ంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సమావేశం జరిగింది. ఈ సమావేశం బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ....8800002024 మీ మొబైల్ నుండి ఈ నెంబర్కు డయల్ చేసి బిజెపి సభ్యులుగా చేరండి. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం భారతదేశాన్ని ఎంత అభివృద్ధి చేస్తుందో మీ అందరికీ తెలుసు కాబట్టి దేశ హితాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీలో పై నెంబర్కు మీ మొబైల్ నుండి మిస్ కాల్ ఇచ్చి భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలుగా చేరండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మంథని నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జ్ మచ్చ గిరి రాము, బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్ మల్లారపు అరుణ్ కుమార్, కోయడ సతీష్, బర్ల సదానందం, మట్ట మల్లేష్, వడ్లకొండ తిరుపతి, పంత కాని విశ్వతేజ, పిల్లి చంద్రయ్య కొమ్ము శ్రీనివాస్, పిడుగు రమేష్, ఇరుగు రాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ మండల యంఆర్ పిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక





అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలో ఆదివారం నాడు యంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి చిరంజీవి మాదిగ అధ్యక్షతన మండల యంఆర్ పిఎస్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాదిగలు అందరు ఐక్యంగా ఉండి రిజర్వేషన్ ఫలాలు తొందరగా అమలుజగడానికి ఉద్యమించాలని అన్నారు, నూతన కమిటీలో మండల అధ్యక్షులుగా మీడిదొడ్డి శ్రీకాంత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నడిమిదొడ్డి రాజ్ కుమార్, అధికార ప్రతినిధి ఏర్పుల మొగులయ్య, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అనిల్ కుమార్, నిరంజన్, కోశాధికారి సోన్నాయిల సునీల్, కార్యదర్శి కొనింటి ఆనంద్, సహాయ కార్య దర్శి సంగేరి మోహన్, సోషల్ మీడియా ప్రతినిధి మాలేదొడ్డి ప్రవీణ్ కుమార్, ఎన్నుకోవడం జరిగింది మాదిగలకు ఇలాంటి సమస్యలు ఎదురైనా అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు కార్యవర్గ సభ్యులు గా పలువురిని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐనా రాయణ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు, మరియు మండల కార్యవర్గ సభ్యులు, ముని పల్లి సురేష్, గుమ్మడి శ్యామ్, అలిగే ప్రవీణ్, అనిల్, అలిగే అనిల్, సోన్నాయిల యేసు రత్నం, మ్యాతరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.






### సామాజిక కార్యకర్త మద్దెల దినేష్

అగ్ని ధార న్యూస్,( రామగుండం): గోదావరిఖని ప్రాంతంలోని విఠల్ నగర్ కు చెందిన నిరుపేద కుటుంబం రామగుండం నగర పాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగంలో ఆటో ట్రాలీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కోడేపాక మహేందర్ 13వ డివిజన్ లో కుటుంబంతో నివసిస్తున్న తరుణంలో వారి ఇంట్లో దురదృష్టం కొద్ది అగ్ని ప్రమాదం జరిగి మంటలు చెలరేగి ఇంట్లో అస్థి నష్టం జరిగిందని, అలాగే మహిళ స్వశక్తి పొదుపు సంఘాల సభ్యుల డబ్బులతోపాటు, ఇంట్లో దాచుకున్న కొన్ని డబ్బులు అగ్నికి ఆహుతి అయ్యాయని, బట్టలు పరుపులు, వంట సామాగ్రి కూడా పూర్తిగా కాలిపోవడం జరిగిందని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన మహేందర్ ఇల్లును చూసి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి స్థానిక రామగుండం తహసీల్దార్ కుమార స్వామి దృష్టికి తీసుకెళ్లడంతో పంచనామా చేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు. అదే విధంగా రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ కి సమాచారం ఇవ్వగా తప్పకుండా మున్సిపల్ కార్పొరేషన్ నుండి మహేందర్ కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటాం అని తెలిపారు అన్నారు.అదే విధంగా స్థానిక రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ కూడా వారికి అండగా నిలిచి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కావున నష్టం జరిగిన కుటుంబాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని మానవతా దృక్పథంతో పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలని వ్యాపారులు మేధావులు సహాయ సహకారాలు అందించాలని కోరామన్నారు. వారి కుటుంబాన్ని సందర్శించిన వారిలో ఏఐయుటిసి నాయకులు ఏం.ఏ. గౌస్, కాసరపు రాకేష్, మున్సిపల్ సూపర్వైజర్ సారయ్య, మరియు సిబ్బంది రొడ్డ రాజేందర్ తో పాటు మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

### నిఘా కళ్ళతో గణేష్ నిమజ్జన శోభాయాత్ర.





అగ్నిధారన్యూస్ పెద్దపల్లి //సుల్తానాబాద్ : గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని పట్టణం లోని గోదావరి వద్ద, గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ పెద్దపల్లి డీసీపీ చేతన ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని , నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు.అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే దిక్సూచిలు ఇంజనీర్లు..!




అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ : దేశానికి దిక్సూచిలు ఇంజనీర్లు అని కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అన్నా రు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపం చాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో ఆదివారం సానా గార్డెన్ లో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లకు శాలువాలు కప్పి మెమోంట్లు అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఇందులో భాగంగా ఎన్. పి. డి. సి. ఎల్. ఏ ఈ రాజేంద్ర కుమార్, ఇరిగేషన్ డి. ఈ కొవ్వూరి రాజేందర్, ఆర్కిటెక్చర్ ఇంజనీర్ దాసరి నిఖిల్ లతోపాటు పలువురు సింగరేణి ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో పెద్దపెద్ద ఆనకట్టలు, రైల్వే మార్గాలు, నూతన గృహాలు వంటి వాటిని ఇంజనీర్ల సహాయంతో కట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీ. హెచ్ లింగమూర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చగిరి రాము, బండ సాయి శంకర్, జబ్బర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు.




అగ్నిధార(రామగిరి మండలం) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ లో ఇంజనీర్స్ డే సందర్భంగా ఆర్జీ త్రీ సివిల్ ఇంజనీర్ ఎన్ రామకృష్ణ గారిని ఘనంగా సన్మానం చేసిన లైన్స్ క్లబ్ సభ్యులు.లైన్స్ క్లబ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సివిల్ ఇంజనీర్ అయిన నందమూరి రామకృష్ణ గారిని ఆర్జి త్రీ లో డి.ఎస్.సి గా విధులు నిర్వహిస్తూన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే ఇప్పుడు మేకిన్ ఇండియాగా అభివృద్ధి చెందుతుంది.అంటే అందులో ఇంజనీర్ల పాత్ర చాలా పెద్దది అని సంక్షేమ సాంఘిక రవాణా ప్రాజెక్టులు ప్రతి దానిలో ఇంజనీర్ పాత్ర ఉంటుందని అన్నారు. దేశానికి సేవ చేయడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్,లైన్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి,డాక్టర్ శరణ్య మారుతి,కాటంసత్యం,క్లబ్బు కోశాధికారి కళాధర్ రెడ్డి,తీగల శ్రీధర్, గుండం రవి,సాగర్,మధు సంజీవ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్నిధార

# ప్రశాంత వాతావరణంలో వేడుకలు ఉండాలి





**వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్:** పెద్దపల్లి పట్టణంలో సోమవారం రోజున వినాయక నిమజ్జనం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని, ఎల్లమ్మ, గుండమ్మ, చెరువులో వినాయకుల నిమజ్జనం ఏర్పాట్లను, ఆదివారం రోజు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా చర్యలు చేపట్టాలని పోలీసు యంత్రాంగానికి మున్సిపల్ శాఖ అధికారులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. తొమ్మిది రోజులు ఎంతో నిష్ఠతో పూజించిన ఆ గణనాథుల నిమజ్జనం సందర్భంగా వేడుకలకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశామని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. పెద్దపల్లి పట్టణంతోపాటు, నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి ఈ సందర్భంగా సూచన చేశారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఏసిపి కృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, మున్సిపల్ అధికారులు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథనిలో బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమం



**– ప్రారంభించిన బిజెపి మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్**

**అగ్నిధార న్యూస్ మంథని :** బిజెపి పార్టీ అక్టోబర్ 2న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నరేంద్ర మోడి చేతుల మీదుగా ప్రారంభించిన సంధర్భంగా ఆదివారం రోజు మంథని మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ దేశ అభివృద్ధికై వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ కి బిజెపి పార్టీకి ప్రతి ఒక్కరూ మద్దతు ఇస్తూ బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి మీ యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిదురాల మధుకర్ రెడ్డి , మండల నాయకులు అరె ఓదెలు, రేపాక శంకర్, బోసెల్లి మౌనిక , ఎలుక సదానందం, చంద్ పాషా, తోటపల్లి లక్ష్మణ్, బూడిద విష్ణు, మనుగు కొమురయ్య, జెట్టి శంకర్, విద్యాసాగర్ రెడ్డి, స్వరూప, పావని తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన కేటీఆర్

**యాదాద్రి భువనగిరి :** తెలంగాణ ఉద్యమ నేత, బీఆర్ఎస్ నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించారు. జిట్టా దశదినకర్మ, సంతాప సభకు హాజరైన కేటీఆర్ జిట్టా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, యువజన సంఘాల నాయకులు ఉన్నారు. కాగా, బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొంతూ ఇటీవలే తుదిశ్వాస విడిచారు.

## నాగం జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్


**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆర్ పరామర్శించారు. కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడిన ఆయన చికిత్స అనంతరం కోలుకున్నారు. విషయం తెలుసుకున్న కేటీఆర్ గచ్చిబౌలిలోని నాగం జనార్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని నాగంను పరామర్శించి, ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

## ట్యాంక్‌బండ్ వద్ద ఉద్రిక్తత..

## ఆ ఫ్లెక్సీలు, బారికేడ్లను తొలిగిన గణేశ్ ఉత్సవ సమితి

హైదరాబాద్: వినాయక నిమజ్జన వేల ట్యాంక్‌బండ్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ట్యాంక్‌బండ్‌పై గణేష్ నిమజ్జనం లేదంటూ పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, భారీ కేడ్లను భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నేతలు తొలగించారు. జాలీలను తొలగించి వినాయకుని నిమజ్జనం చేశారు. అనేక ఏండ్లుగా ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనం జరుగుతుందని.. ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని ఉత్సవ సమితి నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. 2022, 2023లో కూడా ఇలాగే చేశారని, చివరకు ట్యాంక్‌బండ్‌లోనే గణేష్ నిమజ్జనాలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే ట్యాంక్ బండ్‌పై వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే హైదరాబాద్ వ్యాప్తంగా సోమవారం ఆందోళనలు చేస్తామన్నారు.

# అరెకపూడి గాంధీ నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు



**హైదరాబాద్ :** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసం వద్ద ఆదివారం ఉదయం భారీగా పోలీసులు మోహరించారు. దాదాపు 200 మంది పోలీసులు ఆయన నివాసం వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు భారీగా.. ఎమ్మెల్యే గాంధీ నివాసానికి తరలి వచ్చే అవకాశముందని ముందస్తు సమాచారం మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు చేపట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు కొనసాగుతున్నాయి. ఆ క్రమంలో శుక్రవారం కొండాపూర్‌లోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసానికి ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ఎమ్మెల్యే గాంధీ అనుచరులు ప్రయత్నించారు. అ క్రమంలో వారి ప్రయత్నాలను పోలీసులు నిలువరించారు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ... కౌశిక్ రెడ్డి నివాసం కిటికి అద్దాలను ధ్వంసం చేశారు. అలాగే ఎమ్మెల్యే గాంధీ సైతం కౌశిక్ రెడ్డి నివాసంలోని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన్ని సైతం పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం గాంధీతోపాటు అనుచరులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటీవల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరెకపూడి గాంధీ ఎంపికయ్యారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు కేటాయించాల్సిన ఆ పదవిని అరెకపూడి గాంధీకి ఎలా ఇస్తారంటూ బీఆర్ఎస్ నేతలు వరుసగా ప్రెస్ మీట్లు పెట్టి ప్రశ్నిస్తున్నారు. అలాంటి వేళ అరెకపూడి గాంధీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలు ఆరోపణలు గుప్పించారు. దీంతో ఈ ఇరువురు ఎమ్మెల్యేల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు చేసుకున్నారు. ఇక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించకుంటే కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంటుందంటూ కౌశిక్ రెడ్డి.. తన ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ ప్రస్తావించారు. అందుకు కౌశిక్ రెడ్డిని హుజూరాబాద్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని చెప్పారు. అదీకాక పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత.. ఆ పార్టీ ప్రతిపక్షానికే పరిమితమైందని గుర్తు చేశారు.

## బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో స్థానికత నిర్ణయించటానికి జీవో నంబర్ 33ని ఉప సంహరించి, కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చెస్తూ బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. అంతకు ముందు తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్ట డికి సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది .

## నా కొడుక్కి డెంగ్యూ..

## కార్యదర్శే బాధ్యుడు.. కలెక్టర్‌కు ఓ తండ్రి ఫిర్యాదు

**గతంలో డెంగ్యూతో కూతురిని కోల్పోయా..**

**పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**



'నా కుమారుడికి డెంగ్యూ సోకింది. పంచాయతీ కార్యదర్శి మురుగు కాలువలు శుభ్రం చేయించకపోవడంతో దోమలు విజృంభించి రోగాలు సోకుతున్నాయి. మరొకరు డెంగ్యూ బారిన పడకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి సదరు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి' అని ఆదిలాబాద్ జిల్లాలో ఓ బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా.. తాంసి మండలం బండల్‌నాగాపూర్‌లోని తన ఇంటి పరిసరాల్లో 9 నెలలుగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని పోతెమ్ నవీన్ తెలిపాడు. ఇదే విషయాన్ని జూలై 7న కార్యదర్శి హమీద్ దృష్టికి తీసుకెళ్లితే.. మురుగు కాల్వలు ఆన్‌లైన్ కాలేదని సమాధానం ఇచ్చాడని, ఫలితంగా ఈ నెల 9న తన కొడుకు వృషీన్ డెంగ్యూ బారిన పడినట్లు పేర్కొన్నాడు. చికిత్సకు రూ.57 వేలు ఖర్చు అయిందని తెలిపాడు. గతంలో తన కూతురు వైశాలి (7) కూడా డెంగ్యూతోనే మృతి చెందిందని వాపోయాడు. తన కొడుకు డెంగ్యూ బారిన పడటానికి కారణమైన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశాడు.

# దేశ భవిష్యత్తులో ఇంజనీయర్ల పాత్ర కీలకం.

## జేఎన్టీయూ కళాశాలలో 57 వ ఇంజనీర్స్ డే.

## ఆర్జీ త్రీ జీఎం సుధాకర్ రావు.



అగ్నిధార(రామగిరి మండలం) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం దేశ భవిష్యత్తులో ఇంజనీయర్ల పాత్ర కీలకమని ఆర్జీ త్రీ జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ లో ఆదివారం ఇంజనీర్స్ డే ను ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్(ఇండియా) ఛైర్మెన్, జీఎం (రెస్క్యూ) కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఎస్టీపీపీ డీజీఎం పైలా అప్పారావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 57 వ ఇంజనీర్స్ డే-2024 వ సందర్భంగా 164 వ బర్త్ డే భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెక్నికల్ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు చీఫ్ గెస్ట్ గా ఆర్జీ త్రీ జీఎం నరేంద్ర సుధాకర్ రావు హాజరయ్యారు. పెద్ద పెద్ద ఆవిష్కరణలు కూడా చిన్న పనుల తోనే మొదలవుతాయని ఆయన అన్నారు. దేశానికి ఇంజనీర్లు వెన్నుముక అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి పనిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హనర్లు గా జీ.ఎం లు డీ.లలిత్ కుమార్(ఆర్జీ వన్),ఎన్.వి.రాజశేఖర్ రావు(ఎస్టీపీపీ),దేబ్దూలల్.బైద్య(ఎక్స్ ప్లోజివ్స్),జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా.చెరుకు శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెఎన్టియూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

## ఓ.సి.ఎం వన్ లో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు.





అగ్నిధార(రామగిరి మండలం) : పెద్దపల్లి జిల్లా రామగుండం భారత రత్న గ్రహీత, ప్రఖ్యాత ఇంజనీర్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి 164వ జయంతి ని పురస్కరించుకుని, "ఇంజనీర్స్-డే" వేడుకలను ఓ.సి.ఎం వన్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓసిఎం వన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధా కృష్ణ ముఖ్య అతిథి గా పాల్గొని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఆయన విశిష్టతను, కార్యదక్షతను,భారత దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిర్మించిన హైదరాబాద్ డ్రైనేజి వ్యవస్థ ఒక అద్భుతమని, ఆ రోజుల్లోనే సుందరమైన ఎన్నో నగర నిర్మాణాలకు ఆయన వేసిన పునాదియే కారణమని కొనియాడారు. శబ్దంతోనే యంత్రం యొక్క పనితనాన్నే కాకుండా, ప్రమాదాలని కూడా గుర్తించగల గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తి తో సింగరేణిలో మనం చేసే ఇన్నోవేషన్ అడ్వాన్సు టెక్నాలజీ తో ఎంతో పురోగతి సాధించామని అన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి నిరాడంబరత,రాజనీతి, చిత్తశుద్ధి,దూరదృష్టి, సమయపాలన,అంకిత భావం ఎంతో మందికి సూర్తిదాయకమని తెలియజేశారు. స్వాతంత్ర్యానంతరం గత 75 సంవత్సరాలలో భారత దేశం శాస్త్ర,సాంకేతిక, నిర్మాణ,మౌలిక వసతుల కల్పనలో,రక్షణ,అంతరిక్ష రంగాలలో శరవేగంగా పురోగాభివృద్ధి సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది. దీనిలో ఇంజనీర్ల పాత్ర అమోఘమని తెలియజేశారు.

"ఇంజనీర్స్ డే" సందర్భంగా ఓ.సి వన్ లో ఉత్తమ సేవలను అందిస్తున్నందుకు గాను అడిషనల్ మేనేజర్ కోటయ్య మరియు డి.వై.ఎస్.ఈ ఐ.శ్రీనివాస్ గారిని శాలువా మరియు ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ హరిజన్,డిజిఎం లు కాశి విశ్వేశ్వరరావు,ఉదయ భాస్కర్,ఎస్.ఈ జ్ఞానేశ్వర్,జివి సత్యనారాయణ,కాలరీ ఇంజనీర్ నజీర్ అహ్మద్, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస రావు,డి.వై.పి.ఎం సునిల్ ప్రసాద్,సంక్షేమ అధికారి సాయికృష్ణ ఇతర మైనింగ్ మరియు ఈ అండ్ ఎం అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యతగా ఉండాలి



**జిల్లా గౌరవ అధ్యక్షులు సయ్యద్ మస్రత్....**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్ పెద్దపల్లి జిల్లా :** పెయింటర్స్ సభ్యులు ఐకమత్యంగా ఉండాలని గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సమావేశానికి గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ గౌరవ ఆధ్యక్షులు సయ్యద్ మస్రత్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె సయ్యద్ మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు తమ తమ ఇండ్లకు పెయింట్ వేయించుకునేటప్పుడు పెయింటర్స్ ఐడెంటి కార్డు చూసి పనులు ఇవ్వగలరని ఐడెంటి కార్డు లేని వారికి పనులు ఇవ్వడం వల్ల పెయింట్ దొంగతనాలు చేసి, పనులు మధ్యలో వదిలిపెట్టి పోవడం వల్ల ఇంటి యాజమాన్లకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఐడెంటి కార్డు ఉన్నవారికి ఇస్తే మా యూనియన్ తరపున మేము తగు చర్యలు తీసుకుంటామని , ప్రజలు గమనించి యూనియన్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కె సయ్యద్, ఉపాధ్యక్షులు నాని,పల్లె విజయ్, సమ్మయ్య, శ్రీనివాస్, , సంపత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అద్వయ్ సుబ్రహ్మణ్య గ్లింప్స్ ఫస్ట్ అడ్వెంచర్ టైం ఫిక్స్

పాపులర్ నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్, రైటర్, ప్రొడ్యూసర్ బొమ్మాళి రవిశంకర్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం సుబ్రహ్మణ్య రవిశంకర్ కుమారుడు అద్వయ్ ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ చిత్రానికి రవిశంకర్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే సుబ్రహ్మణ్య గ్లింప్స్ లాంచ్ అప్‌డేట్.. మరో 24 గంటల్లో ఫైర్ అంటూ ఇప్పటికే వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మరో న్యూస్ షేర్ చేసింది టీం. సుబ్రహ్మణ్య గ్లింప్స్ ఫస్ట్ అడ్వెంచర్ సెప్టెంబర్ 16న ఉదయం 11:11 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సుబ్రహ్మణ్యలో అద్వయ్ స్టైలిష్ వారియర్‌గా కనిపించబోతున్నట్టు ఫస్ట్ లుక్ చెప్పకనే చెబుతోంది. ఈ మూవీకి కేజీఎఫ్, సలార్ లాంటి చిత్రాలకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన రవి బస్రూర్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని తెలుగుతోపాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.






## సైమా 2024లో తెలుగు సినిమాల హవా..

### అవార్డు విన్నర్ల జాబితా ఇదే

దక్షిణాది సినీ పరిశ్రమలో అందించే ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో టాప్‌లో ఉంటుంది సైమా పాపులర్ అవార్డు సెర్మనీల్లో ఒకటైన సైమా 2024 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం దుబాయ్‌లో సెప్టెంబర్ 14, 15వ తేదీల్లో జరుగుతుంది. 2023కిగాను ప్రకటించిన ఈ అవార్డుల్లో తెలుగు చిత్రాలు తమ సత్తా ఏంటో మరోసారి చాటాయి. నాని నటించిన దసరా, హాయ్ నాన్న సినిమాలు పలు విభాగాల్లో పురస్కారాలు అందుకుని టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయి.


దసరా సినిమా ఏకంగా నాలుగు విభాగాల్లో పురస్కారాలు దక్కాయి. ఈ చిత్రానికి ఉత్తమ నటుడిగా నాని అవార్డు అందుకోగా.. ఇక కీర్తిసురేశ్ ఉత్తమ నటిగా.. ఉత్తమ దర్శకుడిగా శ్రీకాంత్.. ఉత్తమ సహాయ నటుడిగా దీక్షిత్ శెట్టి (కన్నడ యాక్టర్) అవార్డులు అందుకున్నారు.

అవార్డ్ విన్నర్ల జాబితా ఇదే..

ఉత్తమ చిత్రం : భగవంత్ కేసరి
ఉత్తమ సహాయ నటి : బేబి కియారా (హాయ్ నాన్న)
ఉత్తమ దర్శకుడు (డెబ్యూ) : శౌర్యువ్ (హాయ్ నాన్న)
ఉత్తమ నిర్మాత : వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ (హాయ్ నాన్న)
ఉత్తమ నటి (డెబ్యూ): వైష్ణవి చైతన్య (బేబి)
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) : ఆనంద్ దేవరకొండ (బేబి)
ఉత్తమ నటి (క్రిటిక్స్) : మృణాళ్ ఠాకూర్
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) : సాయి రాజేశ్ (బేబి)
ఉత్తమ హాస్య నటుడు : విష్ణు (మ్యాడ్)
ఉత్తమ నటుడు (డెబ్యూ) : సంగీత్ శోభన్ (మ్యాడ్)
ఉత్తమ సంగీత దర్శకుడు : అబ్దుల్ వహాబ్ (హాయ్ నాన్న, ఖుషి)
ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ : రామ్ మిర్యాల (బలగం)

## 'స్క్విడ్ గేమ్' వెబ్ సిరీస్ నా సినిమా కాపీ కొట్టి తీశారు..


### కోర్టుకెక్కిన బాలీవుడ్ దర్శకుడు




ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్' తన సినిమాను చూసి కాపీ కొట్టి తీశారని బాలీవుడ్ దర్శకుడు కేసు వేశాడు. పాపులర్ కొరియన్ డ్రామా 'స్క్విడ్ గేమ్' ఎంత పెద్ద హిట్ అయిందో వేరే చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచంలోని సగం కంటే ఎక్కువ ప్రేక్షకులు ఈ వెబ్ సిరీస్‌ను చూశారు. 2021 నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అయిన ఈ వెబ్ సిరీస్ చాలా పెద్ద హిట్టయింది. రిలీజ్ అయిన కేవలం 28 రోజుల్లో ఈ సిరీస్‌ను ప్రపంచ వ్యాప్తంగా 11 కోట్ల మంది నెట్‌ఫ్లిక్స్ యూజర్లు చూశారు. సిరీస్‌లో వయొలెన్స్ ఎక్కువ ఉన్నప్పటికీ ప్రేక్షకులకు బాగానే చేరువైంది. అయితే ఈ సిరీస్‌ను తన సినిమా లక్ మూవీని కాపీ కొట్టి తీశారంటూ బాలీవుడ్ దర్శకుడు సోహమ్ షా ఆరోపించాడు. అంతేగాకుండా ఇది కాపీరైట్ ఉల్లంఘన కిందకు వస్తుందంటూ న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేశారు. అలాగే ఈ సిరీస్?ను వెంటనే స్ట్రీమింగ్ నుంచి నెట్‌ఫ్లిక్స్ తొలగించాలని కోరారు. అయితే ఈ ఆరోపణలపై నెట్‌ఫ్లిక్స్ తాజాగా స్పందించింది. ఆ డైరెక్ట్ చేసింది కేవలం ఆరోపణలు మాత్రమేనని, అందులో ఎటువంటి నిజాలు లేవంటూ పేర్కొంది. ఈ కథను రాసింది దర్శకత్వం? వహించింది హ్వాంగ్ డాంగ్ హ్యుక్ మాత్రమేనంటూ ప్రకటన విడుదల చేసింది. బాలీవుడ్ నటులు సంజయ్ దత్, మిథున్ చక్రవర్తి, ఇమ్రాన్ ఖాన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం లక్. ఈ సినిమాతోనే శృతి హాసన్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మరోవైపు 'స్క్విడ్ గేమ్' సీజన్ 1 ఇప్పటికే రికార్డు వ్యూస్ సాధించగా.. తాజాగా సీజన్ 2 రాబోతుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్?ఫామ్? నెట్?ఫ్లిక్స్ వేదికగా ఈ ఏడాది డిసెంబర్ 26 నుంచి సీజన్ 2 ప్రసారం కానున్నట్లు మేకర్స్ రివీల్ చేశారు. అలాగే ఈ సిరీస్ ఫైనల్ సీజన్‌ను వచ్చే ఏడాది తీసుకురానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ సంస్థ తాజాగా ఓ వీడియో ద్వారా ప్రకటించింది.


## ఎండ్ టైటిల్స్ వరకు చూశా

**మత్తువదలరా–2 సినిమాకు అదిరిపోయే ప్రశంస ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి**



సెప్టెంబర్ 13న విడుదలై పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మత్తువదలరా–2 సినిమాపై ప్రశంసల జల్లు కురుస్తోంది. నవ్వుల పువ్వులు పూయిస్తోన్న ఈ సినిమాపై అగ్ర తారలు సైతం ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్ ప్రిన్స్ మహేశ్ బాబుతో పాటు పలువురు ప్రశంసించగా ఈ జాబితాలో తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా చేరిపోయారు. ఈ మధ్య కాలంలో మొదటి నుంచి చివరిదాకా ఇంతలా నవ్వించిన సినిమా తనకు కనపడలేదని ఆయన అభినందించారు. ఎండ్ టైటిల్స్‌ని కూడా వదలకుండా చూశానని ఆయన చెప్పారు. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు రితేష్ రాణాకి ఇవ్వాలని మెచ్చుకున్నారు. "దర్శకుడి రాత , తీత , కోత , మోత, ప్రతీది చక్కగా బ్యాలెన్స్ చేస్తూ మనల్ని వినోద పర్చిన విధానానికి అభినందించకుండా ఉండలేము. హ్యాట్సాఫ్ రితేష్ రాణా!" అని చిరంజీవి పేర్కొన్నారు. నటీ నటులు సింహ కోడూరి, ప్రత్యేకించి సత్యకి తన అభినందనలు అని ఆయన తెలిపారు. అలాగే ఫరియా అబ్దుల్లా, కాలభైరవలకు, మంచి విజయాన్ని అందుకున్న మైత్రీ మూవీస్ సంస్థకు, టీమ్ అందరికీ అభినందనలు అని ఆయన మెచ్చుకున్నారు. నిన్ననే 'మత్తు వదలరా - 2' చూశానంటూ ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. వినోదం 100 శాతం గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. కాగా సింహా కథానాయకుడిగా 2019లో వచ్చిన 'మత్తువదలరా' సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమాను రూపొందించారు. ఆడియెన్స్ నుంచి ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తోంది. వెన్నెల కిశోర్, సత్య, ఫరియా అబ్దుల్లా, అజయ్, రోహిణి ముఖ్యమైన పాత్రల్లో నటించారు. రితేశ్ రాణా దర్శకత్వం వహించగా పెదమల్లు చిరంజీవి–హేమలత నిర్మాతలుగా ఉన్నారు. మైత్రీ మూవీస్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమాకు కాలభైరవ సంగీతం అందించారు.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా



శర్వానంద్, నిత్యమీనన్ కాంబోలో వచ్చిన చిత్రం మళ్లీ మళ్లీ ఇది రాని రోజు. క్రాంతిమాధవ్ దర్వకత్వంలో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ మంచి టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత డైరెక్ట్ చేసిన వరల్డ్ ఫేమస్ లవర్ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. తాజాగా క్రాంతి మాధవ్ కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించాడు. ఈ చిత్రం %ఱ+ూ% టైటిల్‌తో రాబోతుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా రాబోతున్న ఈ చిత్రం తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. కొంతమంది స్నేహితులు ఖాజీపేట్ జంక్షన్ సమీపంలోని రైల్వే బ్రిడ్జిపై కూర్చొని సరదాగా ఎంజాయ్ చేస్తుండగా.. కింద నుంచి రైలు వెళ్తుంది. ప్రయాణం మొదలైంది.. అంటూ లాంచ్ చేసిన ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఆర్తి క్రియేటివ్ టీమ్ బ్యానర్‌పై గంటా కార్తీక్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ నవంబర్‌లో మొదలు కానుంది. ఈ సినిమా నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నాడట క్రాంతి మాధవ్. ఇప్పటివరకు చేసిన సినిమాల కంటే భిన్నమైన కథతో కొత్త సినిమా తీయబోతున్నాడని ఫస్ట్ లుక్‌తో హింట్ ఇచ్చేస్తున్నాడు డైరెక్టర్.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com